జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 184 | హైదరాబాద్, ఏప్రిల్ 26 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ప్లీనరీకి ముస్తాబైన భాగ్యనగరం..



# రేపే గులాబీ పండుగ..

హైదరాబాద్, : గులాబీ పండుగకు సర్వం సిద్ధమైంది. బుధవారం జరిగే తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) 21వ ఆవిర్భావ వేడుకకు రాజధాని హైదరాబాద్ నగరం ముస్తాబైంది. ప్లీనరీ జరగనున్న హైదరాబాద్ ఐటీకారిడార్‌లోని హెచ్ఐసీసీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. హెచ్ఐసీసీ పరిసర ప్రాంతాలన్నీ గులాబీ రంగు సంతరించుకున్నాయి. ప్లీనరీకి రాష్ట్రం నలుమూలల నుంచి టీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులను ఆహ్వానిస్తూ భాగ్యనగరం నలువైపులా గులాబీ తోరణాలు వెలిశాయి. ప్లీనరీ కోసం పార్టీ ప్రత్యేకంగా నియమించిన అలంకరణ కమిటీ, తీర్మానాల కమిటీ, భోజనాల కమిటీ, మీడియా కమిటీ, పార్కింగ్ కమిటీ తదితర కమిటీలు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ప్లీనరీ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేశాయి. పార్టీ నుంచి ఆహ్వానాలు వెళ్లిన ప్రతినిధులు మాత్రమే హాజరవనున్న ప్లీనరీ వేదిక నుంచి గులాబీ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్లీనరీలో ప్రభుత్వం ఎనిమిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి 11 రకాల తీర్మానాలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరు శంఖం పూర్తిస్తూ ఆ మేరకు కూడా ప్రత్యేక తీర్మానాలు ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం 10 గంటలకల్లా ప్రతినిధులంతా సభా ప్రాంగణానికి చేరుకోనున్నారు. 11 గంటలకు పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ సభా ప్రాంగణానికి చేరుకుని పార్టీ జెండా ఎగురవేస్తారు. సీఎం తొలిపలుకుల అనంతరం సాయంత్రం 5 గంటల దాకా ప్లీనరీ కొనసాగనుంది.

**హాజరవనున్న 3 వేల మంది ప్రతినిధులు... ప్రత్యేక వంటకాలతో విందు**

రాష్ట్ర మంత్రివర్గం, రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు, మహిళా కో ఆర్డినేటర్లు, జెడ్పీటీసీ సభ్యులు, మునిసిపల్ మేయర్లు, చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులు,పట్టణాలు, మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితర ప్రతినిధులు మొత్తం 3 వేల మంది దాకా ప్లీనరీకి హాజరవనున్నారు. ప్లీనరీకి హాజరవనున్న ప్రతినిధులు, మహిళా ప్రతినిధులు, మీడియా సిబ్బంది తదితరుల కోసం ప్రత్యేకంగా భోజన స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ సంప్రదాయ, ఇతర ప్రత్యేక వంటకాలను ప్రతినిధుల కోసం సిద్ధం చేసేందుకుగాను అన్ని ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణమైన హెచ్ఐసీసీ రాజధాని నగరంలోని రద్దీ ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## ఈ నెల 30న ఢిల్లీలో సీఎంలు, సీజేఐల సదస్సు



న్యూఢిల్లీ: ఈ నెల 30న ఢిల్లీలో అన్ని రాష్ట్రాల సీఎంలు, హైకోర్టు సీజేల కాన్ఫరెన్స్ జరగనుంది. సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వం వహిస్తున్న ఈ సమావేశానికి పీఎం మోడీ కూడా హాజరు కానున్నారు. నేషనల్ జ్యూడిషియల్ ఇన్ఫ్రాస్ట్రక్టర్ అథారిటీ ఏర్పాటు ప్రధాన ఎజెండాగా ఈ సదస్సు నిర్వహించనున్నారు. దేశంలోని కోర్టుల్లో మౌలిక సదుపాయాల మెరుగు కోసం అథారిటీని ఏర్పాటు చేయాలని సీజేఐ ఎన్వీ రమణ గత కొన్ని రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేక కోర్టుల్లో పనితీరు మందకొడిగా సాగుతోందని, ఈ సమస్యలన్నింటికీ అథారిటీ ఏర్పాటు పరిష్కారం కాగలదని సీజేఐ చెబుతున్నారు. అథారిటీ ఏర్పాటుతో కేసులు త్వరితగతిన పరిష్కారం జరిగి ప్రజలకు సత్వర న్యాయం అందే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా కోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వీలైనంత త్వరగా నింపాలని న్యాయమూర్తులు కోరుతున్నారు. అలాగే కరోనా నేపథ్యంలో కోర్టుల్లో వేల కొద్దీ కేసులు పేరుకుపోయాయని, వాటిపై కూడా ఈ సదస్సులో చర్చించనున్నారు.

# కాంగ్రెస్, టీఆర్ఎస్‌లో... పీకే పరేషాన్?

- ప్రత్యర్థులతో ఒక్కడే కలిసి పనిచేస్తే ఎట్లా ?
- ఇది రెండు పార్టీలకు నష్టమేనంటున్న నేతలు
- తాజాగా కేసీఆర్‌తో రెండు రోజుల భేటీ
- జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై చర్చ
- ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరేందుకు సోనియా, రాహుల్‌తో ప్రశాంత్ కిశోర్ మంతనాలు




హైదరాబాద్, : ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ వ్యవహారం కాంగ్రెస్, టీఆర్ఎస్‌లో అయోమయానికి తెరతీసింది. రెండు రోజుల పాటు ప్రగతి భవన్‌లోనే ఉండి సీఎం కేసీఆర్‌తో ఆయన సుదీర్ఘ మంతనాలు జరపడం మరింత గందరగోళానికి దారితీసింది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పీకే ఇప్పటికే ఆ పార్టీ చీఫ్ సోనియాగాంధీ, ముఖ్య నేత రాహుల్ గాంధీతో పలుమార్లు భేటీ అయ్యారు. త్వరలోనే కాంగ్రెస్‌లోకి ఎంట్రీ ఇస్తారనే చర్చ సాగుతుండగా.. ఉన్నట్టుండి హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. ప్రగతి భవన్‌లో కేసీఆర్‌తో చర్చించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై వారు చర్చించినట్టు ప్రగతి భవన్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవైపు కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తూనే తెలంగాణలో ఆ పార్టీకి రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న టీఆర్ఎస్‌తో పీకే కలిసి పనిచేయడం రెండు పార్టీల్లోని నేతలను హైరానాలో పడేసింది. దీని వల్ల జనంలో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, రెండు పార్టీలకు నష్టమేనని నేతలు అంటున్నారు.

**రెండురోజులు కేసీఆర్‌తో చర్చల మీద చర్చలు**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే టార్గెట్?గా అడుగులు వేస్తున్న టీఆర్ఎస్.. ప్రజానాడి తెలుసుకోవడానికి పీకేను ఎలక్షన్ స్ట్రాటజిస్ట్‌గా అపాయింట్ చేసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన పీకే.. రాజకీయ పరిస్థితులు, టీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వంపై ప్రజాస్పందన ఎలా ఉందనే రిపోర్టు కేసీఆర్‌కు ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పీకే టీం చేసిన సర్వే రిపోర్టుపై శని, ఆదివారం జరిగిన రెండు రోజుల సమావేశంలో ఇద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది. (మిగతా 2లో..)




## కోఠి ఉమెన్స్ కాలేజ్ మహిళా యూనివర్సిటీగా మార్పు

హైదరాబాద్ : కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణలో తొలి ఉమెన్ యూనివర్సిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ మహిళా వర్సిటీ ఏర్పాటుపై ఉన్నత విద్యామండలి అధికారులతో భేటీ అయిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉత్తర్వుల కాపీని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్?లర్ ప్రొఫెసర్ రవీందర్ కు అందజేశారు. వర్సిటీ ఏర్పాటుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు కేటాయించినట్లు ఆమె చెప్పారు. ఈ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి ఆధ్వర్యంలో విధివిధానాలు రూపొందించాలని మంత్రి సబిత ఆదేశించారు. బోధన సౌకర్యాలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు సమకూర్చాలని చెప్పారు.

## కాంగ్రెస్ 'చింతన్ శిబిర్' కు కొత్త కమిటీలు



న్యూఢిల్లీ: వచ్చే నెల 13 నుంచి 15 వరకు ఉదయ్‌పూర్‌లో 'చింతన్ శిబిర్' అనే పేరుతో మూడు రోజుల పాటు మేధోమథనం కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో చర్చించే పలు అంశాలకు సంబంధించిన జాబితాను తయారు చేసేందుకు కొత్తగా 6 కమిటీలను పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఏర్పాటు చేశారు. ప్రతి కమిటీకి ఓ కన్వీనర్ ను నియమించారు. ఫార్మర్స్ అండ్ అగ్రికల్చర్ కమిటీకి భూపేందర్ సింగ్ హుడా, యూత్ అండ్ ఎంపవర్ మెంట్ కు అమరీందర్ సింగ్ వారింగ్, ఆర్గనైజేషన్ కమిటీకి ముకుల వాస్నిక్, సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్ మెంట్ కు సల్మాన్ ఖుర్షీద్, ఎకానమీ కమిటీకి పి.చిదంబరం, పొలిటికల్ కమిటీకి మల్లికార్జున ఖర్గే ను కన్వీనర్లుగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది.

## ఉద్యోగాలకు సిలబస్, పరీక్ష విధానం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విధానంపై సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టుల వర్గీకరణ, పరీక్షా విధానంతో పాటు సిలబస్‌ను ప్రభుత్వం ప్రకటించింది. గ్రూప్-1లో 19 రకాల పోస్టులు, గ్రూప్-2లో 16 రకాల పోస్టులకు నియామక ప్రక్రియను చేపట్టనున్నారు. గ్రూప్-1 పోస్టులకు 900 మార్కులతో, గ్రూప్-2 పోస్టులకు 600 మార్కులకు రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీకి సంబంధించిన ఇంటర్వ్యూలను ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇక గ్రూప్-3లో 8 రకాల పోస్టులకు 450 మార్కులకు రాత పరీక్ష, గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్ పోస్టులకు 300 మార్కులకు రాతపరీక్ష నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## లాల్ గడి మలక్ పేటలో ఫార్మాసుటికల్స్ ల్యాబ్ ప్రారంభించిన కేటీఆర్




శామీర్ పేట, : శామీర్ పేట మండలంలోని లాల్ గడి మలక్ పేట పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫేర్రింగ్ ఫార్మాసుటికల్స్ ల్యాబ్ ను మంత్రి కేటీఆర్ సోమవారం ప్రారంభించారు. ఇలాంటి సంస్థల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు. అలాగే ఈ సంస్థలలో కొత్త కొత్త పరిశోధనలు జరిగి తద్వారా అభివృద్ధిని మరింత సాధించవచ్చని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసుటికల్స్ సంస్థ ప్రతినిధులు, ఎంపీపీ ఎల్లుబాయ్ బాబు, జడ్పీటీసీ అనిత, లాల్ గడి మలక్ పేట సర్పంచ్ వనజ , ఎంపీటీసీ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# కాంగ్రెస్, టీఆర్ఎస్‌లో...
# పీకే పరేషాన్?

(మొదటిపేజీ తరువాయి)
జాతీయ స్థాయిలో బీజేపీకి ప్రత్యామ్నాయ రాజకీయ కూటమి ఏర్పాటు, ఇందుకు కాంగ్రెస్ పార్టీ ఎంతవేరకు అవసరమనే అంశంపైనా చర్చించినట్టుగా సమాచారం. ఏయే రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పరిస్థితులు ఉన్నాయి, ఏం చేస్తే బీజేపీని గద్దె దించవచ్చు.. అనే కోణంలోనూ చర్చ జరిగినట్టు ప్రగతి భవన్ వర్గాలు చెప్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత కేసీఆర్, పీకే మధ్య చర్చలు ముగిశాయి. అంతకుముందు ఇద్దరు కలిసి లంచ్ చేశారు. కేసీఆర్‌తో పాటే ప్రశాంత్ కిశోర్ ఎర్రవల్లిలోని సీఎం ఫాం హౌస్‌కు వెళ్లారు. రాత్రి మరోసారి కేసీఆర్‌తో చర్చించిన అనంతరం సోమవారం తెల్లవారుజామున ఆయన ఢిల్లీ వెళ్లిపోతారని తెలిసింది.

**ఐప్యాక్‌తో పీకే అనుబంధం తెగినట్టేనా ?**

ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్‌లో చేరేందుకు సోనియా, రాహుల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు వచ్చిన టైంలోనే ఆయన టీఆర్ఎస్ అధినేతతో భేటీ అయ్యారు. తాను కాంగ్రెస్‌లో చేరినా తన టీం (ఐప్యాక్) టీఆర్ఎస్‌కు పనిచేస్తుందని ఆయన చెప్పినట్టుగా ప్రగతి భవన్ వర్గాలు వెల్లడించాయి. ఐప్యాక్ టీం తమ పార్టీ కోసం పనిచేస్తుందని, ఐప్యాక్‌తో పీకే తన అనుబంధాన్ని తెంచుకున్నారని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కన్ఫర్మ్ చేశారు. మరో టీవీ ఇంటర్వ్యూలో దీనికి భిన్నంగా.. పీకేను మించిన వ్యూహకర్త కేసీఆర్ అని అన్నారు. ఐప్యాక్ నుంచి పీకే నిష్క్రమించినట్టుగా చెప్తున్నా దానితో ఆయన అనుబంధం తెంచుకోవడం అంత ఈజీ కాదు. కాంగ్రెస్‌లో చేరడానికే ఆయన ఐప్యాక్ నుంచి బయటికి వచ్చినట్టు చెప్పుకుంటున్నారని తెలుస్తున్నది. ఇది కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతలను మరింత హైరానాకు గురి చేస్తున్నది.

**కాంగ్రెస్‌తో ఉంటూ టీఆర్ఎస్‌తో పనిచేస్తే కష్టమే !**

రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు కాంగ్రెస్ రాజకీయ ప్రత్యర్థిగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 28.4 శాతం ఓట్లతో 19 సీట్లలో విజయం సాధించింది. కాంగ్రెస్‌లో పీకే చేరితే ఆయనకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ పదవి ఇస్తారని, ఆయన రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు పార్టీ విజయానికి దోహదం చేస్తాయని రాష్ట్ర నేతలు కూడా లెక్కలు వేసుకున్నారు. ఇతర పార్టీలతో పొలిటికల్ అసైన్‌మెంట్లు వదులుకొని వస్తేనే కాంగ్రెస్‌లో చేర్చుకుంటామని ఆయన చేరికపై ఏర్పాటు చేసిన కమిటీ కూడా తేల్చిచెప్పింది. అయినా పీకే టీఆర్ఎస్ చీఫ్‌తో భేటీ కావడం, టీఆర్ఎస్‌తో ఐప్యాక్ పొలిటికల్ అసైన్‌మెంట్ కంటిన్యూ చేస్తుందని పేర్కొనడం జాతీయ రాజకీయాల్లోనూ చర్చనీయాంశమైంది. ఈ నెల 27న టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసీఆర్ పొలిటికల్ స్పీచ్‌పైనా పీకే చర్చించినట్టుగా తెలుస్తున్నది. ఆయన ఐప్యాక్‌కు దూరమైనట్టు బయటికి చెప్తున్నా, బ్యాక్ ఎండ్‌లో ఆయన దానికి వర్క్ చేస్తూనే ఉంటారని అనుమానిస్తున్నారు. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అవకాశాలు దెబ్బ తీస్తే జాతీయ స్థాయిలోనూ నష్టం తప్పదంటున్నారు.

**పీకే తాజా రిపోర్ట్సపైనా పరేషాన్?**

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 40 మందికిపైగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని తాజా రిపోర్టులోనూ పీకే తేల్చి చెప్పినట్టు తెలుస్తున్నది. వారి స్థానంలో అక్కడ ఎవరు క్యాండిడేట్ అయితే బెటర్ అనే కోణంలోనూ సర్వే చేసి ఆ రిపోర్ట్స కూడా కేసీఆర్‌కు ఇచ్చినట్టు సమాచారం. పీకే ప్రతిపాదించిన ఆల్టర్నేట్ క్యాండిడేట్లలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్ల పేర్లు సైతం ఉన్నాయనే ప్రచారం రెండు పార్టీల నేతల్లో గందరగోళం సృష్టిస్తున్నది. ఫాం హౌస్‌లోనూ వీరిద్దరు చర్చలు జరపడంపై మరింత హైడ్రామా కొనసాగుతున్నది. కేసీఆర్‌ను జాతీయ నేతగా ప్రొజెక్ట్ చేసే పీకే.. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు ఏవేరకు దోహదపడుతారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## మానవ హక్కులు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమే
### మానవ హక్కుల కమిషన్ చైర్మన్ చంద్రయ్య



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : మానవ హక్కుల గురించి తెలుసుకోవడం ప్రతి ఒక్కరి జీవితంలో భాగమేనని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జి చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, అటవీ అధికారి శాంతారామ్, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్ రావు, తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మానవ హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా మానవ హక్కుల పై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. రాష్ట్రంలో 2019లో మొదటిసారిగా మానవ హక్కుల కమిషన్ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఉమ్మడి జాబితాలో సూచించిన విషయాల కోసం మానవ హక్కుల ఉల్లంఘన పై విచారణ చేయడానికి భారతదేశానికి 1993 మానవ హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం రూపొందించబడిందని అన్నారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖలతో పాటు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమం, వయోజన విద్య, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యుత్ విద్య, ఇతరాత్ర శాఖల సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించాలని పలు సూచనలు, సలహాలు చేశారు. మానవ హక్కులకు సంబంధించి 511 సెక్షన్లు ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి, పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ ను తొలగించండి: తిమ్మాపూర్ గ్రామ భ లో తిర్మానం



జన్నారం రూరల్, ఏప్రిల్ 25, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మిని విధుల నుంచి తొలగించాలని తిమ్మాపూర్ గ్రామ సభ లో తిర్మాణం చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల పై , గ్రామంలో ని సమస్యల పై చర్చలు జరిపారు. మిషన్ భగీరథ నిళ్ళు తమ గూడానికి రావడం లేదని త్రాగు నీరు అందించాలని నాయికపోడ్ కులాస్తు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ జాడి గంగాధర్, ఉపసర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు చంద్రయ్య, వెంకట్, రాజన్న, లక్ష్మి, శ్రీనివాస్, కార్యదర్శి లావణ్య, అంగన్వాడీ టీచర్ జాడి సంజీవ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎన్జీవో ప్రెసిడెంట్ గా కె.ఇందిర నియామకం



విశాఖపట్నం, ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ NGO ప్రెసిడెంట్ గా కె.ఇందిర నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్టేట్ NGO ప్రెసిడెంట్ అధ్యక్షులు డా .కె .శివ భాగ్యరావు, కె.ఇందిర నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు కె.ఇందిర నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖ పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా కె.కార్తీక్ నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) కె.కార్తీక్ విశాఖ పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గా నియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, కె.కార్తీక్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు కె .కార్తీక్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ ర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖపట్నం పశ్చమ నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షులుగా పుట్టా మణికంఠ నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖ పశ్చమ నియోజక వర్గం యువజన విభాగఅధ్యక్షులునియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులుగా గూడూరు సీతామహాలక్ష్మీ, పుట్టా మణికంఠ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు పుట్టా మణికంఠ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ ర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం ఎన్జీవో విభాగం అధ్యక్షులుగా శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియామకం



విశాఖపట్నం,ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం NGO విభాగం శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియమితుల య్యారు. ఈ మేరకు విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం NGOవిభాగం అధ్యక్షులుగా డా .కె .శివ భాగ్యరావు, శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు శ్రీ దలై శివ ప్రసాద్ యాల్ల రావు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ అనకాపల్లి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ గా ప్రముఖ సంఘ సేవకుడు నమ్మి అప్పల రాజు యాదవ్ నియామకం



విశాఖపట్నం ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) అనకాపల్లి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ గా నమ్మి అప్పల రాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్,నమ్మి అప్పల రాజు యాదవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు నమ్మి అప్పల రాజు యాదవ్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## జిల్లాలో ఘనంగా తైదల బాపు జన్మదిన వేడుకలు
### 2022 మొక్కలు నాటి,పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు



మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్24, ప్రజాపాలన:సినీ గేయ రచయిత, నిర్మాత తైదల బాపు 45వ జన్మదిన వేడుకల్ని ఆయన అబిమానులు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తన. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి సేల్ఫీ దిగి పంపాలని అయన అబిమానులకు విలుపునిచ్చిన నేపథ్యంలో మొక్కలు నాటి , కేక్ కట్ చేసి అబిమానం చాటుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం తో పాటు తాండూర్, మాదారం, నిలయ పల్లె, పెర్కపల్లి, ఆదిల్ పేట,నస్పూర్, కన్నెపల్లి, జన్కపూర్, బెల్లంపల్లి, జన్నారం తదితర మండలాల్లో తైదల బాపు 45వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 2022 మొక్కలు నాటి,పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా పండ్లు, మజ్జిగ,రాగిజావా, గర్భిణీలకు, బాలింతలకు పండ్లు, పౌష్టికాహారం, డ్రైఫ్రూట్స్, శ్రీ రాంపూర్ సాయి దృష్టి అందుల ఆశ్రమం లో అన్న దానం నిర్వహించారు. తైదల బాపు బవిషత్తులో మరెన్నో చిత్రాలకు నిర్మాత వహించి,మరిన్ని పాటలు రచించి, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని అభిమానులు ఆకాంక్షించారు. అదేవిధంగా మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమంలో అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు
### సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని రైతులకు పంట సాగుకు ప్రాజెక్టుల కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే దిశగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సభర్వాల్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, వరుణ్ రెడ్డి, అదనపు ఎస్పి (అడ్మిన్) అచ్చే శ్వరరావు, జడ్పీ చైర్ పర్సన్ కోవా లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, లతో కలిసి జిల్లాలోని చిన్న వాంకిడి గ్రామ సమీపంలో గండి పడిన కాలువను పరిశీలించిన అనంతరం వట్టి వాగు, అడ ప్రాజెక్టుల కింద ఉన్న కాలువలను తనిఖీ చేశారు. స్మిత అగర్వాల్ మాట్లాడుతూ సాగు నీటి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఈ ప్రాజెక్టు కింద కాలువల పనులు ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని తెలిపారు. ఆడ ప్రాజెక్టు 10 టి ఎం సీ లు, వట్టి వాగు ప్రాజెక్టు 2.89 ఎఫ్ టి సి, నీటి సామర్థ్యం కలిగి ఉన్నాయని, ఈ ప్రాజెక్టుల కింద ఖరీఫ్ సీజన్ కు గానూ సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రాజెక్టులకు అనుసంధానమైన కాలువలలో ఎలాంటి పూడిక లేకుండా తొలగింపు పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తూములలో అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని అన్నారు. గుత్తేదారుల తో మాట్లాడి డిసెంబర్ నెల వరకు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో రక్తహీనత లోపం లేకుండా పోషణ్ అభియాన్ కార్యక్రమం లో పౌష్టికాహారం, చిరుధాన్యాల వినియోగంపై ప్రజలకు చైతన్యం తీసుకువచ్చి జాతీయస్థాయిలో కేబి ఆసిఫాబాద్ జిల్లా కు గుర్తింపు తీసుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్, రాజన్న, ఆర్డిఓ దత్తు, జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 25 ఏప్రిల్ ప్రజా పాలన : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా ఈరోజు అర్జీ దారుల నుండి వివిధ సమస్యలపై 122 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను వింటూ తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో ప్రతి వారం రైతు సదస్సులు నిర్వహించి సమస్యలను పరిష్కరించడం వలన ప్రజలు జిల్లా స్థాయిలో కార్యాలయాల చుట్టు తిరగడం తగ్గిందన్నారు. చిన్న చిన్న భూ సమస్యలు మండల స్థాయిలో తహసీల్దార్లు అక్కడికి అక్కడే పరిష్కరిస్తే ప్రజలు ఇబ్బంది పడరని తెలిపారు. భూ సమస్యల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కొసం రెవిన్యూ డివిజన్ స్థాయిలో మరియు మండల స్థాయిలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి 50 వేలుగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను 2 వేలకు తగ్గించడం జరిగిందన్నారు. పద్ధతి ప్రకారంగా ఆర్ఐ నుండి తహసీల్దార్, ఆర్డిఓ స్థాయి నుండి కలెక్టర్ కు దరఖాస్తులు వంపినట్లయితే సమస్యలు పరిష్కరించుటకు వీలు పడుతుందన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి సాయంత్రం వరకు పరిష్కారం కొసం కలెక్టర్ కు పంపాలన్నారు. కొన్ని భూ సమస్యల పరిష్కారానికి ధరణిలో ఆప్షన్స్ రాలేదని, వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. మండల కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్లు దృష్టికి వచ్చిందని, ఇక ముందు ఇలా జరుగకుండా తహసీల్దార్లు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవిన్యూ సదస్సుల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్ రెవిన్యూ డివిజనల్ అధికారులు విజయ కుమారి, అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాంరెడ్డి, ఏఓ హరిత అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాఫిర్యాదులలో అదనపు కలెక్టర్ లు పి. రాంబాబు, హేమంత్ బోర్కడే, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంకం శివకుమార్



బెల్లంపల్లి , ఏప్రిల్ 25, ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సోమవారం నాడు జరిగిన ఎన్నికల్లో స్థానిక బూడిద గడ్డ బస్తీకి చెందిన అడ్వకేట్ అంకం శివకుమార్, భారీ మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. 28 ఓట్లకు గాను 27 ఓట్లు పోల్ కాగా 18 ఓట్లు అంకం శివకుమార్ కు రాగా, 9 ఓట్లు ప్రత్యర్థిగా పోటీ చేసిన చిప్ప మనోహర్ కు రావడంతో, శివ కుమార్ ఎన్నికైనట్టుగా ఎన్నికల అధికారి తెలిపారు.

## గువ్వలగూడెం వద్ద జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్: ఎమ్మెల్యే కందాల..



నేలకొండపల్లి : నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం వద్ద జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కృషి మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోదం.త్వరలోనే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.కొంత మంది నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం మానుకోవాలి. నేలకొండపల్లి మీడియా సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, వెల్లడించిన.. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య,రైతు బందు మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సర్పంచ్ గండు సతీష్,జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, పాల్గొన్నారు.

## గ్రూప్ 2 విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసిన కృపసాగర్ ముదిరాజ్



మేడిపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉస్మానియా యూనివర్సిటీలో 5 మంది పేద ముదిరాజ్ నిరుద్యోగ విద్యార్థులకు రూ15 వేల రూపాయలు గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ ను ఉచితంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతరబోయిన కృపసాగర్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కృపసాగర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గంలో విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించుకుని వారి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ముదిరాజు విద్యార్థులకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బాలకృష్ణ ముదిరాజు, కే లింగం ముదిరాజు, బీ మహేష్ ముదిరాజు, ఎం ఉమేష్ ముదిరాజు, అంజన్, హర్షవర్ధన్, ఎం మహేష్ ముదిరాజు, ఆర్ నవీన్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిదేదీ ఉండదు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 25 ఏప్రిల్ ప్రజా పాలన : కసి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని, మనోధైర్యంతో ముందుకు సాగితే విజయాలు మీ స్వంతమని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ఎస్సి , ఎస్టీ నిరుద్యోగ యువతకు సబ్ ఇన్స్పెక్టర్ , పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ఏర్పాటు చేసిన శిక్షణ ఉచిత శిభిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సి , ఎస్టీ నిరుద్యోగ యువతకు సంబంధిత శాఖల పరంగా ఉచిత శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గానీ , ముందుగాని చరిత్రలో ఎప్పుడు లేని విదంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 80 వేల ఉద్యాగాలను భర్తీ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిదంగా పోలీస్ శాఖలోనే 40 వేల ఉద్యాగాలకు నోటిఫికేషన్లు రాబోతున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు సంపాదించుకునే విదంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పరంగా ఎంత ఖర్చు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉచిత శిక్షణ శిభిరంలో అధ్యాపకులు, నివాసం, బోజనం ఖర్చులతో పాటు 2 వేల రూపాయల స్టడీ మెటీరియల్ ను కూడా అందచేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. శిక్షణ అనంతరం స్టడీ మెటీరియల్ మాత్రమే కాకుండా ప్రతి సబ్జెక్టు పైన అవగాహనా కల్పించుకొని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని యువతకు సూచించారు. ప్రస్తుతం ఇస్తున్న 2 నెలల శిక్షణ అనంతరం సబ్జెక్టును మరచిపోకుండా ఉండేందుకు వీలుగా ప్రతి నెల జిల్లాలో పరీక్షలు నిర్వించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మీ తల్లి దండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 పోలీస్ రెసిడెన్షియల్ జిల్లా శిక్షణ కేంద్రాలు (డీటీసీ) ఉండగా , వికారాబాద్ జిల్లాలో అన్ని సౌకర్యాలతో డీటీసీ ఉండడం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. అదేవిదంగా ఎస్సి , ఎస్టీ నిరుద్యోగ యువతకు ఇక్కడే శిక్షణ ఇచ్చేందుకు కృషి తీసుకున్న పోలీస్ శాఖను కలెక్టర్ అభినందించారు. జిల్లా సూపెరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్. కోటి రెడ్డి మాట్లాడుతూ అపోహలకు తావివ్వకుండా ఆత్మ విశ్వాసంతో చదువుతూ ముందుకు సాగాలని అన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాందించాలంటే ఓర్పు చాల అవసరమని అన్నారు. చదువుకునేందుకు ఆర్థికం, పేదరికరం ఏది అడ్డురాకూడని నిరాశకు తావివ్వకుండా కృషి చేయాలని సూచించారు. రెగ్యులర్ చదువులకు, పోటీ పరీక్షలకు ఎంతగానో తేడా ఉంటుందని దానికనుగుణంగా చదుకోవాలని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లేశం , జిల్లా ట్రైబల్ అభివృద్ధి అధికారి కోటాజీ , డీటీసీ ప్రిన్సిపాల్ పి.వి. మురళీధర్ , వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ కుమార్ , డిఎస్పీ సత్యనారాయణ, అధ్యాపకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఫాస్టర్ కమలాకర్, వర్ధంతికి హాజరైన కౌన్సిలర్



బెల్లంపల్లి, ఏప్రిల్ 25, ప్రజా పాలన ప్రతినిధి: గత సంవత్సరం కొవిడు సందర్భంగా మృతి చెందిన, బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీకి చెందిన పాస్టర్, కనకం కమలాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమమ్, కన్నాల బస్తిలోని తన స్వగృహంలో సోమవారం నాడు కుటుంబ సభ్యులు, ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి పట్టణ ఒకటవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సూరం సంగీత భానేష్, అతని అనుచరులు, హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బానేష్, తాళ్ల కృష్ణమోహన్, రేగుల వెంకన్న, చింతల రమేష్, దండ బోయిన భాస్కర్, ఒద్ది సంజీవ్, పిల్లి ఆనంద్, వారి కుటుంబ సభ్యులు, చర్చి, సభ్యులు, అధిక సంఖ్యలో హాజరై క్రైస్తవ మతాచారం, ప్రకారం ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ



మధిర ఏప్రిల్25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎర్రుపాలెం, మధిర మండలాల ఏం యు యు ప్రభాకర్ మరియు %బాజీఖవీ% కళాశాల, ఎర్రుపాలెం అధినేత దండెంసత్యనారాయణ రెడ్డి ,ఇనగాలి స్కూల్ హెచ్. ఎం. శ్రీనివాస్, మగినం నాగేశ్వరరావు పాల్గొన్నారు, ప్రభాకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు ఉన్నటువంటి ప్రాధాన్యత మరి దేనికి లేదని విద్య వల్లనే మనిషి గౌరవంగా తలెత్తుకొని జీవిస్తారు అని, సమాజంలో గుర్తింపు వస్తుందని కాబట్టి విద్య పట్ల శ్రద్ధతో విద్యార్థులు విద్యను అభ్యసించాలని కోరారు, సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంత విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో ఉన్నతమైన విలువలతో, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లేని సౌకర్యాలతో అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు ఈ విద్యా సంస్థ ఒక వరమని ఈ సంస్థను స్థాపించిన మేనేజ్మెంట్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల స్కూల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ డైరెక్టర్లు చందు మరియు వెంకట్ నారాయణ, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బెల్లంపల్లి మీడియా సేవలు అభినందనీయం: అడ్వకేట్ గోలి శ్రీనివాస్



బెల్లంపల్లి, ఏప్రిల్ 25, ప్రజా పాలనప్రతినిధి: బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ఓటు వేసే హక్కును సాధించే క్రమంలో, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చూపిన చొరవ అభినందనీయమని బెల్లంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు అడ్వకేట్ గోలి శ్రీనివాస్ అన్నరు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో వివిధ కారణాలతో తనకు ఓటు హక్కు వినియోగించుకో కుండా చేస్తున్న కథనాలను, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ప్రసారాలు చేసిన సందర్భంగా, ఈరోజు జరిగిన ఎన్నికల్లో, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు, ఓటు హక్కును కల్పించినందుకు, స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం మత్తులో కన్న కొడుకును హతమార్చిన కసాయి



మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్24, ప్రజపాలన.: పెంచి పెద్ద చేసి ప్రేమానురాగాలు పంచాల్సిన తండ్రి కసాయి గా మారాడు. మద్యం మత్తులో బార్యతో గోడవ పెట్టుకుని విచక్షణ కోల్పోయి అబంశుభం ఎరుగని 11నెలల పసిగుడ్డును హత మార్చిన సంఘటన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామపంచాయతీ లో సోమవారం జరిగింది. విరాల్లోకి వెళ్ళి తే.. క్యాథన్ పెల్లి మున్సిపాల్టీలోని పులిమడుగు గ్రామానికి చెందిన తన భార్యతో జరిగిన గొడవ కారణంగా మద్యం మత్తులో బొళ్ళన శ్రీ కృష్ణ ను అతి కిరాతకంగా హతమార్చాడు. ఈ ఘటన పులిమాడుగు ప్రాంతంలో చోటు చేసుకుంది.బొల్లాన నరేష్ ,జ్యోతి ఇద్దరు సమీప ఇటుక బట్టీలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మద్యం సేవించి ఇంటికి వచ్చిన బొల్లాన నరేష్ కు కొడుకు ఏడుస్తూ ఉంటం కోపానికి గురయ్యాడు. దీంతో భార్య బర్తల మద్య గోడవకు దారితీసింది. విచక్షణ కోల్పోయిన నరేష్ తన కొడుకును ఇటుక బట్టకేసి బలంగా కోట్టి అత్యంత కిరాతకంగా హత్య చేశాడు.స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి ఎస్సై జి సుధాకర్ చేరుకొని చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు.

## ప్రజల సౌకర్యార్థం రాముని చెరువు పార్కు అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రజాపాలన :ప్రజలకు సౌకర్యార్థం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా రాముని చెరువు పార్కు అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. సోమవారం 3 కోట్ల 50 లక్షల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో చేపట్టనున్న జిల్లా కేంద్రంలోని రాముని చెరువు పార్కు అభివృద్ధి పనులకు శాసనమండలి సభ్యులు దండె విఠల్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాముని చెరువు పార్కును అత్యాధునికంగా అన్ని హక్కులతో నిర్మించడం జరుగుతుందని, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాముని చెరువు పార్కులో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని, నిర్మాణం పూర్తయితే జిల్లాకే తలమానికంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, మున్సిపల్ చైర్పర్మన్ పెంట రాజయ్య, వైసైచైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్. పి.ఎ.సి.ఎస్. చైర్మన్ వెంకటేష్, వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315


మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 26, ఏప్రిల్ 2022

## ముంచుకొస్తున్న ఎరువుల సంక్షోభం

మన దేశానికి ఎరువులు ఎగుమతి చేసే ప్రధాన దేశాల్లో రష్యా, ఉక్రెయిన్ కూడా ఉన్నాయి. ఇవి రెండూ ఇప్పుడు యుద్ధంలో మునిగి ఉండటంతో రాబోయే వానకాలం సీజన్‌లో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయా అనే అనిశ్చితి నెలకొన్నది. మరోవైపు దేశీయ ఉత్పత్తి కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ పరిస్థితిని గమనించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన మోదీ ప్రభుత్వం ఈ విషయంలో తీవ్రమైన అలసత్వాన్ని చూపుతున్నది. సకాలంలో ఎరువులు లేకపోతే దేశ వ్యవసాయరంగం సంక్షోభంలో మునిగే ప్రమాదం ఉన్నది. ఐదవది, మొరాకో నుంచి మనకు డీఏపీ రావాల్సి ఉంది. కానీ, మొరాకోకు అవసరమైన ముడిపదార్థం అమ్మోనియా రష్యా నుంచి సరఫరా కావటం లేదు. దీంతో దీనికి అంతరాయం ఏర్పడింది. ఆరవది, ఎరువుల మార్కెట్లో ఉన్న మరో ప్రముఖ దేశమైన ఇరాన్‌తో ఇప్పటికీ మనకు సరైన ఒప్పందం లేదు. గత యాసంగి సీజన్లో అంతర్జాతీయంగా యుద్ధ పరిస్థితులు లేవు. దీంతో ఎరువుల సరఫరా మార్గాల్లో ఎటువంటి ఆటంకాలూ లేవు. కాబట్టి రైతులకు ఎరువుల విషయంలో ఇబ్బందులు ఏర్పడలేదు. కానీ, ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే వానకాలం సీజన్‌కు అవసరమైన ఎరువుల లభ్యత గురించి ఆందోళన కలుగుతున్నది. మన దేశానికి కీలక సరఫరాదారులైన రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య దాదాపు రెండు నెలలుగా యుద్ధం కొనసాగుతుండటం, నల్లసముద్రంలో సరఫరా మార్గాలకు ఆటంకాలు ఏర్పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎంఓపీ (మ్యురియేట్ ఆఫ్ పొటాష్) ఎరువుకు సంబంధించి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఎగుమతిదారు రష్యా. మనదేశానికి అవసరమైన ఎంఓపీలో మూడోవంతును రష్యా, బెలారస్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఇక యూరియా విషయానికొస్తే.. ఉక్రెయిన్‌పై మనం ఆధారపడుతున్నాం. భారతదేశానికి యూరియా ఎగుమతి చేస్తున్న దేశాల్లో మూడో స్థానంలో ఉక్రెయిన్ ఉంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్నందున ఆ రెండు దేశాలేగాక బెలారస్, ఎస్తోనియా, లాత్వియా వంటి ఇతర దేశాల నుంచి కూడా ఎరువులు వచ్చే పరిస్థితి లేదు. కేంద్రప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్తపడి.. ఎరువుల సరఫరా కోసం ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవటంలో నిర్లక్ష్యం చూపుతున్నది. దేశీయంగా కూడా ఎరువుల ఉత్పత్తి పెంచడానికి తగిన చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాదు.. యూరియా, సహజ వాయువు, డీఏపీ, ఎంఓపీల ధరలు అంతర్జాతీయం గా పెరుగుతూ వాటి భారం రైతులపై పడే పరిస్థితి కనిపిస్తున్నది. దీని నుంచి రైతులను ఆదుకోవటానికి దేశ బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలి. కానీ, ఆ పని చేయకపోగా 2022-23లో ఎరువుల సబ్సిడీకి కేవలం ఒక లక్ష కోట్లు మాత్రమే కేటాయించింది. ఎరువుల సబ్సిడీకి సంబంధించి నిపుణులు ఈ ఆర్థిక సంవత్సరానికి చేసిన అంచనాల్లో ఇది సగం కూడా కాదు. 2021-22లో 356.53 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) యూరియా మనదేశంలో అవసరం కాగా.. 2020-21లో 98.3 ఎల్ఎంటీ యూరియాను దిగుమతి చేసుకున్నాం. మనదేశ యూరియా దిగుమతులకు సంబంధించి ఇదే అత్యధికం. 2021-22లో కూడా దాదాపు ఇదే పరిమాణంలో దిగుమతులు ఉండే అవకాశం ఉంది. ఈసారి మంచి నైరుతి రుతుపవనాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ అంచనాల దృష్ట్యా సాగు పెరిగే అవకాశం ఉన్నది. ఫలితంగా దాదాపు 370 ఎల్ఎంటీ యూరియా అవసరం అవుతుంది. మరోవైపు దేశీయంగా యూరియా ఉత్పత్తి గడిచిన నాలుగేండ్లలో దాదాపు నాలుగు లక్షల టన్నులు మాత్రమే పెరిగి 246.03 ఎల్ఎంటీకి చేరింది. అంటే మరో 125 ఎల్ఎంటీ యూరియాను దిగుమతి చేసుకోవాల్సి ఉన్నది. ప్రధానమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 2018 నాటికి ఏటా 12.7 ఎల్ఎంటీ సామర్థ్యంతో ఉత్పత్తిని ప్రారంభించాల్సిన రామగుండం ఎరువుల కర్మాగారం (జూన్ 2021తో సహా అనేక గడువులను దాటినప్పటికీ) ఇంకా ఉత్పత్తి ప్రారంభించలేదు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న సింద్రీ, తాల్చేర్, గోరఖ్‌పూర్, బరౌని వంటి ఇతర ఎరువుల కర్మాగారాల పునరుద్ధరణ కూడా జరగలేదు. దీనిద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆత్మనిర్భర్ కార్యక్రమంపై ఉన్న చిత్తశుద్ధి ఎటువంటిదో తెలుస్తున్నది. ఇక డీఏపీ విషయానికి వస్తే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా దేశీయంగా ఉత్పత్తి పెరగకపోగా 2019-20లో 45.50 ఎల్ఎంటీ ఉన్న ఉత్పత్తి 2020-21 వచ్చేసరికి 37.74 ఎల్ఎంటీకి పడిపోయింది. 2021-22లో 123.89 ఎల్ఎంటీ డీఏపీ అవసరం ఉండగా దేశీయంగా 37.74 ఎల్ఎంటీ ఉత్పత్తి జరిగింది. 48.82 ఎల్ఎంటీ దిగుమతిని కూడా కలుపుకొని 86.56 ఎల్ఎంటీ మాత్రమే సరఫరా చేయగలిగాం. 2022-23 వానకాలం సీజన్‌కు ఎక్కువ డిమాండ్ ఉన్న నేపథ్యంలో 140 ఎల్ఎంటీ డీఏపీ అవసరం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతవరకు సరఫరా అవుతుందన్నది అనుమానమే. ఇక ఎంఓపీ విషయానికివస్తే పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతున్నాం. ఇందులో అత్యధికభాగం రష్యా, బెలారస్ నుంచి వస్తున్నది. రాబోయే సీజన్లో సుమారు 40 ఎల్ఎంటీ అవసరం ఉంటుందని అంచ నా. దేశీయంగా ఎంతమాత్రం ఉత్పత్తి లేని పరిస్థితిలో ఎంఓపీ ఎంతవరకు అందుబాటులో ఉంటుందనేది అనుమానమే. యూరియాతో ఎక్కువ సమస్య లేదు. ఎందుకంటే, దాని ధరపై ప్రభుత్వ నియంత్రణ ఉంది. కానీ, యూరియాయేతర ఎరువులు మాత్రం నియంత్రణ పరిధిలో లేవని ప్రభుత్వం చెప్తున్నది. ఈ ఎరువుల దిగుమతిదారులకు, తయారీదారులకు ఎరువుల్లో ఉండే పోషకాలను బట్టి టన్నుకు ఇంత అనే నిర్ణీత సబ్సిడీని ప్రభుత్వం ఇస్తున్నది. నిజానికి ఇది నియంత్రణ పరిధిలో లేనివి కావు. మరింత నియంత్రణలో ఉన్నవని తేలుతుంది. ఎలాగంటే, 'నియంత్రణ పరిధిలో లేవని' పేర్కొంటున్న డీఏపీ, ఎంఓపీ, ఎన్‌పీకేల ధరలను నిర్ణయించుకునే అధికారం దిగుమతిదారులకు, కంపెనీలకు లేదు. కానీ, ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ సంక్షుభిత పరిస్థితుల కారణంగా.. వీటి ధరలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి, వీటిని దిగుమతిదారులు నష్టాలకు ఎందుకు దిగుమతి చేసుకుంటారు? రెండో విషయం ఏమంటే.. ఎరువుల సరఫరాకు సంబంధించి విదేశాలతో ఉన్న ఒప్పందం గడువు గతేడాదితో ముగిసిపోయింది. భారత ప్రభు త్వం కొత్తగా ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ, రష్యా పాత ఒప్పందానికి అనుగుణంగా ఎరువులను సరఫరా చేస్తుందని కేంద్రం చెబుతున్నది. డీఏపీ, ఎంఓపీ, ఎన్‌పీకేలను అదనంగా సరఫరా చేస్తుందని పేర్కొంటున్నది. కానీ, ఇంతవరకూ ఎటువంటి చెల్లింపు ప్రక్రియలు చోటుచేసుకోలేదు. కాబట్టి, కేంద్రం చెప్పే మాటలను నమ్మగలమా? మూడవది, రష్యా నుంచి దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించింది. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. నాటో, యూరోపియన్ దేశాల రక్షణ కింద రష్యా నుంచి ముడిచమురు దిగుమతి చేసుకుంటున్నప్పటికీ.. ఎరువుల విషయంలో ఇది సాధ్యం కాదు. నాలుగవది, కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. డీఏపీ, ఎన్‌పీకేఎస్ సరఫరా విషయంలో భారతీయ కంపెనీలు సౌదీ అరేబియా, ఇరాన్ నుంచి హామీ పొందాయని చెప్పారు. సౌదీ నుంచి దేశానికి ప్రతి నెలా 30 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ రాబోతున్నదన్నారు. మనకు 29 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ అవసరం కాగా నెలకు 30 వేల టన్నులు దిగుమతి చేసుకొంటూ పోతే, మరికొన్ని నెలల్లో రాబోతున్న వానకాలం సీజన్‌కు కీలకమైన డీఏపీని మోదీ సర్కార్ ఎలా సరఫరా చేస్తుంది?

# వివక్షను బయటి నుంచి చూస్తే ఎలా?



ద్వేషాన్ని, వివక్షను స్వయంగా అనుభవించడం వేరుబీ బయటి నుంచి దాన్ని తెలుసుకోవడం వేరు. భారత్‌లో ఒక ముస్లింగా ఉండటం అనేది ఎలా ఉంటుందో స్వయంగా అలాంటి జీవితాన్ని అనుభవిస్తున్న వారికే తెలుసు. నిరుపేదలూ, నిరక్షరాస్యులైన ముస్లింలు కూడా ఈరోజు ద్వేషాగ్ని బారిన పడుతున్నారు. అయినా మనలో చాలా మందిమి ఇంకా ముస్లింలను ఈ దేశంలో బుజ్జగిస్తున్నారని భావిస్తుండటమే దారుణం. మన దేశంలో ప్రతి రంగంలోనూ ముస్లింల ప్రాతినిధ్యం వారి జనాభాతో పోలిస్తే కింది స్థాయిలోనే ఉందన్నదే నిజం. ఆర్థిక, సామాజిక అంశాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకంటే ముస్లింల పరిస్థితే ఘోరంగా ఉందని సచార్ కమిటీ దశాబ్దిన్నర కాలం క్రితమే తేల్చి చెప్పింది. నిజాలు ఇలా ఉండగా... ఇంత ద్వేషపూరిత వాతావరణాన్ని ఇన్నేళ్లుగా, నిరవధికంగా దేశీయ ముస్లింలు భరిస్తూ ఉండటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మంచివారు లేచి నిలబడి చెడుకు వ్యతిరేకంగా ఏమీ చేయనప్పుడే సమాజంలో దుష్టత్వం సంభవిస్తుంది. ఈ వారం నేను ఒక ప్రశ్న సంధించాలని అనుకుంటున్నాను. మీరు ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించినట్లయితే, మన దేశంలో ఇవాళ జరుగుతున్న అత్యంత విషాదకరమైన, కలవరపెట్టేటటువంటి పరివర్తనలను మీరు అర్థం చేసుకోవడంలో నా ప్రశ్న మీకు సహాయపడుతుంది. ఈరోజు మన భారతదేశంలో ఒక ముస్లింగా ఉండటం అంటే ఎలా ఉంటుందో నన్ను కాస్త వివరించనివ్వండి. అలాగని నేను సంపన్నులను, ప్రభావశీలురను లేదా బాగా చదువుకున్న ముస్లింల గురించి మాట్లాడటం లేదు. ప్రత్యేకించి తమకు అందుతున్నదానితో బతకడం తప్ప మరేమీ చేయలేని నిరుపేద, నిరక్షరాస్యులైన ముస్లింల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. ముస్లింలలో వీరి జనాభానే అధికంగా ఉంటోంది. వీరిలో ఒకరిగా ఉన్నట్లయితే మనకు ఏమనిపిస్తుంది అనేదే నా ప్రశ్న.

**అనుభవిస్తేనే బాధ తెలుస్తుంది!**

ద్వేషాన్ని, వివక్షను స్వయంగా అనుభవించడం వేరుబీ బయటినుంచి దాన్ని తెలుసుకోవడం వేరు. భారత్‌లో ఒక ముస్లింగా ఉండటం అనేది ఎలా ఉంటుందో స్వయంగా అలాంటి జీవితాన్ని అనుభవిస్తున్న వారికే తెలుసు. కొన్ని నెలలుగా తమను ఊచకోత కోయాలనీ, ముస్లిం జాతినే లేకుండా చేయాలనీ చేస్తున్న పిలుపులను వాళ్లు వింటూ వచ్చారు. అల్లర్లకు తామే కారణమని ఆరోపణలకు గురయ్యారు. వారి ఇళ్లను కూల్చి వేశారు. ఈ చర్యలకు పాల్పడినట్లు రుజువైన వారిని బాధితులు చూస్తుండగానే క్షేమంగా పంపేశారు. ప్రధాని ఆవాస్ యోజన లబ్ధిదారులైన వితంతువులు కూడా బాధితులయ్యారు. పాకిస్తానీ పాటలను విన్నందుకు వారి మైనర్ పిల్లలను నిర్బంధించారు. హిందూ పూజారులం అని చెప్పుకున్న పురుషులు ముస్లింల మహిళలపై అత్యాచారం చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ఇది ఏ రకంగానూ సమగ్రమైన జాబితా కాదు ఇది, ఈ కథనాన్ని రాయడం ప్రారంభించినప్పుడు నా దృష్టికి వచ్చిన అనేక ఘటనలకు సంబంధించిన వివరాల సేకరణ మాత్రమే! మరింత లోతుగా పరిశోధిస్తే ఇలాంటి ఘటనలు ఎన్నో బయటపడే అవకాశం ఉంది. నా ప్రశ్న ఏమిటంటే, ఇలాంటి అనుభవాలు మీకు ఎదురై ఉండి ఉంటే మీరు ఏ అనుభూతి పొంది ఉంటారు అన్నదే.

**వివక్షా, బుజ్జగింపా... ఏది సత్యం?**

నిజంగా విచిత్రమైన విషయం ఏమిటంటే, ఇంత ఘోరంగా ముస్లింల పట్ల వ్యవహరిస్తున్నప్పటికీ మనలో చాలామందిమి ఇంకా ముస్లింలను ఈ దేశంలో బుజ్జగిస్తున్నారని భావిస్తుండటమే! మనం వాస్తవాలను మాత్రమే తెలుసుకున్నట్లయితే, మన దేశంలో ప్రతి రంగంలోనూ ముస్లింల ప్రాతినిధ్యం వారి జనాభాతో పోలిస్తే కింది స్థాయిలోనే ఉందన్నదే నిజం. 2006 సంవత్సరంలోకి వెళ్లి చూసినట్లయితే, ఆర్థిక, సామాజిక అంశాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకంటే ముస్లింల పరిస్థితే ఘోరంగా ఉందని సచార్ కమిటీ తేల్చి చెప్పింది. ఈ ఒక్క వాస్తవమే మనదేశంలో ముస్లింల అసలైన స్థితిగతులను తేటతెల్లం చేస్తోంది. నేను ఆకార్ పటేల్ రాసిన 'అవర్ హిందూ రాష్ట్ర' పుస్తకంపై ఆధారపడి ఈ విషయాలు చెబుతున్నాను. దేశ జనాభాలో ముస్లింలు 15 శాతంగా ఉన్నారు కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింల వాటా 4.9 శాతం మాత్రమే. పారామిలిటరీ సర్వీసులో 4.6 శాతం మంది ముస్లింలు ఉండగా, ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్ ఉద్యోగాల్లో ముస్లింల వాటా 3.2 శాతం మాత్రమే. ఇక సైన్యం విషయానికి వస్తే 1 శాతం మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు. దామాషా ప్రాతినిధ్యం ప్రకారం అయితే పార్లమెంటులో 74 సీట్లు ముస్లింలకే ఉండాలి. కానీ 27 మంది ముస్లింలు మాత్రమే ప్రస్తుత పార్లమెంటులో ఉన్నారు. భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో ఒక్క ముస్లిం ముఖ్యమంత్రి కూడా లేడంటే ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. 15 రాష్ట్రాల్లోని మంత్రివర్గాల్లో ఒక్క ముస్లిం మంత్రీ లేరు. 10 రాష్ట్రాల్లో ఒకే ఒక్క ముస్లిం మంత్రి ఉన్నారు. అది కూడా మైనారిటీ వ్యవహారాల ఇన్ చార్జ్ పదవి మాత్రమే వీరికి దక్కుతోంది.

**అందులోనూ అన్యాయమే...**

2014లో గానీ, 2019లో గానీ భారతీయ జనతా పార్టీ తరఫున ఒక్క ముస్లిం కూడా లోక్‌సభ ఎంపీగా లేరు. 1998 నుంచి గుజరాత్ రాష్ట్రం తరపున లోక్‌సభకు గానీ, విధాన సభకు గానీ ఒక్క ముస్లింను కూడా బీజేపీ పోటీలో నిలబెట్టలేదని ఆకార్ పటేల్ తన పుస్తకంలో రాశారు. అంటే గుజరాత్ జనాభాలో 9 శాతం మంది ముస్లింలు ఉన్నా, గత 24 సంవత్సరాలుగా ఒక్క ముస్లిం అభ్యర్థిని కూడా బీజేపీ అటు ఎంపీ స్థానానికి గానీ, ఇటు ఎంఎల్ఏ సీటుకు గానీ పోటీలో నిలపలేదు. ఇలాంటి పచ్చి నిజాలను నేను ఇంకా ఇంకా చెప్పగలను గానీ చెప్పను. నేను చెప్పదలుచుకున్నది చెప్పేశాను. మన రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్ (రా)లో ఒక్క ముస్లింను కూడా నియమించినట్లుగా నేనయితే వినలేదు. ఈ పరిస్థితుల్లో 'రా' సంస్థ ఒక ముస్లిం ఉద్యోగిని కలిగి ఉంటేనే మనం ఆశ్చర్యపడాల్సి ఉంటుంది. అయితే, ఈ వాస్తవాలన్నీ కూడా మనకు బోధపర్చని విషయం ఒకటుంది. ఇంత ద్వేషపూరిత వాతావరణాన్ని ఇన్నేళ్లుగా, నిరవధికంగా భరిస్తూ ఉండటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మనకు ఈ విషయం నిజంగానే తెలీదు. ఎందుకంటే ఇదంతా మన అనుభవంలోకి రాలేదు కదా! రాజకీయనేతలు నన్ను చెదపురుగు అని పిలుస్తారనీ, బాబర్ సంతానం అని నన్ను వర్గీకరిస్తారనీ, పదేపదే నన్ను పాకిస్తాన్ వెళ్లిపొమ్మంటారనీ నేనయితే ఊహించలేను. కానీ ప్రతిరోజూ మన ముస్లిం సోదరులూ, సోదరీమణులూ ఈ అనుభవాలనే ఎదుర్కొంటున్నారు.

**మౌనమునిత్వం ఇంకా ఎన్నాళ్లు?**

మతద్వేషాన్ని రెచ్చగొడుతున్న వారి మాటలూ, చేతలకూ వ్యతిరేకంగా మాట్లాడాలని కోరుతూ గత వారమే 13 ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉత్తరం రాశారు. ప్రధాని అలా మాట్లాడతారో లేదో నాకయితే తెలీదు. వాస్తవానికి చాలా కాలంగా ప్రధాని మోదీ ఇలాంటి విద్వేష వాతావరణాన్ని రెచ్చగొట్టే వారి వ్యవహారానికి సంబంధించి మౌనం పాటిస్తున్నారని మాత్రం తెలుసు. కారణాలు ఏవయినా కావచ్చు... అత్యంత క్షుద్ర స్వరాలు మాట్లాడటాన్ని అనుమతిస్తూ వాటి ప్రభావం గురించి ప్రధాని పట్టించుకోకుండా ఉదాసీనతను పాటిస్తున్నారు. విజ్ఞానం అనేది తరచుగా వాట్సాప్ మీమ్స్ స్థాయికి కుదించుకుపోతున్న ఈ రోజుల్లో మనందరికీ ఒక విషయం వర్తిస్తుంది. మంచివారు లేచి నిలబడి చెడుకు వ్యతిరేకంగా ఏమీ చేయనప్పుడే సమాజంలో దుష్టత్వం సంభవిస్తుంది. ఈ వాస్తవాన్ని మరింత గంభీరంగా మీరు వర్ణించాలనుకుంటుంటే... జాన్ డానీ చెప్పిన సూక్తిని నన్ను చెప్పనివ్వండి. "ఏ మనిషీ ఒంటరి ద్వీపంలో లేడు. ముస్లింల జీవితాలపై ఈ రోజు మోగుతున్న మృత్యుఘంట రేపు మీ మీదకు కూడా మళ్లవచ్చు."

# వరి... ఉరి కాకుండా ఆపలేమా?



కొంతకాలంగా తెలంగాణలో వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నలిగిపోతున్న వరి పండించే రైతన్నలకు ప్రత్యామ్నాయం చూపవలసి ఉంది. వరి పండించవద్దని చెప్పడం సరైంది కాదు. వరి కొనుగోలు సమస్య ముఖ్యంగా యాసంగి పంటకు వస్తుంది. కారణం యాసంగిలో వడ్ల మిల్లింగ్‌లో ఎక్కువ నూకల శాతం ఉండడమే. నూక శాతాన్ని తగ్గించుకోవడానికి మిల్లర్లు బాయిల్డ్ రైస్ వైపు మొగ్గు చూపడం వలన కేంద్రం కొనుగోలుకు విముఖంగా ఉంది. రైస్‌కు ఉన్న డిమాండ్ బాయిల్డ్ రైస్‌కు లేకపోవడం, బాయిల్డ్ రైస్ వినియోగం దేశంలో తగ్గుతుండడం కేంద్ర ప్రభుత్వ నిరాసక్తతకు ఊతమిస్తున్నాయి. సమస్యను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సబబు కాదు. రైతుల క్షోభను అర్థం చేసుకుని ఇరు ప్రభుత్వాలూ సానుభూతితో పరిష్కారం కోసం కృషి చేస్తే రైతుల మన్ననలను పొందగలరు. సమస్యకు మూలకారణమైన నూకలు, బాయిల్డ్ రైస్ వినియోగానికి ఉన్న అవకాశాలను పరిశీలించి అమలు చేస్తే, రైతులకు మంచి ధరను అందించవచ్చు. వీటిని వినియోగించి 'ఇథనాల్' తయారీకి మంచి అవకాశం ఉంది. దేశంలో ప్రస్తుతం ఉన్న ఇంధనం కొరత, అధిక ఇంధన ధరలకు ఒక పరిష్కారం కూడా అవుతుంది. పెట్రోల్ కొరత, దాని ఇతర ఉత్పత్తుల ధరల పెరుగుదల వలన, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. బ్లెండెడ్ పెట్రోల్ ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు. అన్ బ్లెండెడ్ పెట్రోల్‌పై లీటరుకు రెండు రూపాయల అదనపు ఎక్సైజ్ సుంకం ఉండడం వలన, బ్లెండెడ్ పెట్రోల్ వినియోగించడానికి ఆర్థిక ప్రోత్సాహం కూడా ఉంది. ఇథనాల్ ఉపయోగిస్తే రైతులకు మేలుతో పాటు, దేశానికి పెట్రోలియం దిగుమతుల భారం తగ్గుతుంది. దేశంలో 'ఇథనాల్' కొరతను కూడా అధిగమించవచ్చు. కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల విజయవాడలో బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా, వరి ఉత్పత్తులతో ఇథనాల్ తయారీకి, రెండు తెలుగు రాష్ట్రాల్లో అవకాశం మెండుగా ఉందనీ, తయారీకి ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామనీ చెప్పడం కూడా గమనార్హం. ఇథనాల్‌ను రైస్ తయారీలో కూడా మితంగా ఉపయోగిస్తారు. నూకలను, బాయిల్డ్ రైస్‌ను పిండిగా మార్చి ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. చర్మ సౌందర్యానికి ఫేస్‌ప్యాక్, రైస్ బిస్కెట్లు, నిల్వ ఆహార పదార్థాల తయారీలో కూడా బియ్యపు పిండిని వాడుతారు. ఇవే కాకుండా ఇంకా మెరుగైన వినియోగానికి మార్గాలను పరిశోధనల ద్వారా అన్వేషించి ఉపయోగించడం ద్వారా వరి రైతులకు ఊరటనివ్వడమే కాకుండా పారిశ్రామిక ఉద్యోగ అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థికం పరిపుష్టమౌతుంది.

## క్రీడాకారులకు సామాగ్రి అందజేసిన వార్డు సభ్యులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలోని వాలిబాల్ క్రీడాకారులకు స్థానిక అనుబంధ గ్రామం జాజొనిబావికి చెందిన వార్డ్ సభ్యులు వల్లపు మల్లమ్మ-నర్సింహ సొంత ఖర్చులతో వాలిబాల్ ఆట వస్తువులను గూడెం శ్రీనివాస్ చేతుల మీదుగా ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా గూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ....గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా సామగ్రిని అందించినట్లు తెలిపారు. యువత మంచి క్రీడా స్ఫూర్తితో పలు పోటీల్లో పాల్గొని రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు వల్లపు మల్లమ్మ నర్సింహ కు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

## "బిసి" బందును అమలు చేయాలి

### రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్



బెల్లంపల్లి ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని నిరుద్యోగ, బీసీల అందరికీ, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని, లేదా "బిసి "బంధు పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్ సోమవారం నాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లిలో " ప్రజా పాలన" ప్రతినిధితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు, ఉద్యోగ నోటిఫికేషన్, జారీ చేయాలని, మరియు గత 10 సంవత్సరాల క్రితం నిలిచిపోయిన ఉద్యోగాల,భర్తీని రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగులకు, మరియు అన్ని సామాజిక వర్గాలకు వెంటనే ఉద్యోగాల భర్తీ చేయాలని, లేదా యు.ఎన్ లో మాదిరిగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 2 వరకు ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, చేయలేని పక్షంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని, బిసి బంధు పథకం ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఐదు లక్షల రూపాయల నగదు పథకం ద్వారా "బిసి" బందును అమలు చేయాలని సీఎం కెసిఆర్ను డిమాండ్ చేశారు.

## బొర్రా వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతికి హాజరైన పొంగులేటి



వైరా :తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు లిపొంగులేటి శ్రీనివాసరెడ్డిలి సోమవారం ఖమ్మంజిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా మండలంలోని కమ్మవారి కల్యాణ మండపంలో జరిగిన రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ తండ్రి లిమాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వర్లులి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

## దళిత ఆత్మగౌరవ పోరాట ర్యాలీని విజయవంతం చేద్దాం

### దళిత గిరిజన ఐక్యతను చాటుద్దాం-ప్రో. నునావత్ దేవదాస్ నాయక్



జగిత్యాల, ఏప్రిల్ 25 (ప్రజాపాలన): మెట్పల్లి పట్టణంలో ఈ నెల 26న దళిత గిరిజన బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న దళితుల ఆత్మగౌరవ పోరాట ర్యాలీని విజయవంతం చేయాలని అఖిల భారతీయ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ప్రొఫెసర్ నునావత్ దేవదాస్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కార్యాలయంలో దేవదాస్ నాయక్ మాట్లాడుతూ మల్లాపూర్ మండలం నడికూడా గ్రామం మరియు మెట్పల్లి పట్టణంలోని ఆరాపేటలో హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళితులను కుల వివక్షతకు గురిచేయడం జరిగిందన్నారు. దళితులను అవమానించిన నిందితులను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వ తరుపున భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పాలకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుకారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి దళిత గిరిజన సంఘాల పై ఉన్నదని గుర్తు చేశారు.

## ఆళ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో శ్రీ మంతం ఉత్సవాలు



బోనకల్, ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలో ఆళ్లపాడు అంగన్వాడి కేంద్రంలో శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు పాల్గొని శ్రీమంతం జరిగిన మంద ఉషా గణేష్ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడీ కేంద్రం లో ఇచ్చే పోషక పదార్థాలు తీసుకోని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని బిడ్డ కి అంది%శీ%చి ఆరోగ్యం వంతమైన జివితాన్ని గడపాలని, తల్లి బిడ్డ ల క్షేమం కోసం శ్రీ మంత కార్యక్రమం జరిపించుకొవాలని కోరారు. శ్రీమంతం నిర్వహిస్తూన్న అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ అభినందించారు .ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సేన్ బీ, గౌరమ్మ ,అయాలు కుటుంబ పేద్దలు పాల్గొన్నారు.

# గుట్టుగా.. గుట్కా దందా..!

- విఫలమైన నిఘా వ్యవస్థలు
- కిరాణ కొట్లలో పాన్ టేలల ద్వారా

### గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు





మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్24, ప్రజాపాలన : నిషేధిత గుట్కా వ్యాపారం జిల్లా కేంద్రంలో గుట్టుగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికీ. కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. మాఫియా ఎత్తులు వేస్తూ. నిషేధిత గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. పోలీసులు అక్కడక్కడా దాడులు చేసి పట్టుకున్నప్పటికీ.. వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. నగర శివారులే అడ్డాలుగా ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ప్రజల అలవాటునే ఆసరాగా చేసుకొని ధరలను నాలుగింతలుగా అధికం చేసి అందినకాడికి దండుకుంటున్నారు.

**మంచిర్యాల నలుమూలలు విస్తరించారు**

జిల్లా కేంద్రంలో ని నగరంలోని గోదావరి రోడ్డు, మార్కెట్, పాత మంచిర్యాల, హమాలీ వాడ , రాజీవ్ నగర్ తో పాటు పట్టణానికి చివరలో రహస్యం గా స్థావరాలు ఏర్పాటు చేసుకుని నగరమంతా వ్యాపారం విస్తరించారనే సమాచారం. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9వ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తుల పై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరం. వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. అయితే ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో, జిల్లా కేంద్రంలో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. కానీ ఇవేమీ అధికారులకు కనిపించకపోవడం విచారకరం.

**తూతూమంత్రంగానే దాడులు..**

ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడుశాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ, ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఇక పోతే పోలీసు శాఖ అధికారులు అప్పుడపుడు గుట్కా స్తావరాలపై ధాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఐతే ఈ దాడులు నామమాత్రంగా జరుగుతున్నాయని , గుట్కా వ్యాపారులకు సహాకరిస్తూ ఒక పోలీసు అధికారి ప్రతినెలా మామూళ్లు తీసుకుంటున్నట్లు వినికిడి. దీంతో వీటి ధరలను మూడు, నాలుగిందలు చేసి విక్రయిస్తున్నారు. మూడు రూపాయికే విక్రయించాల్సిన గుట్కాను రూ.10నుంచి 30 రూపాయలకు విక్రయిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ని చాలా కిరాణ షాపుల్లో , పాన్ టేలలో విరివిగా గుట్కా విక్రయాలు జరుగుతున్నాయని విమర్శలు వచ్చిపడుతున్నాయి.

## పార్స్ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు నియామకం



ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, గొర్లి సూరిబాబు నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు గొర్లి సూరిబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు .

## పార్స్ విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియామకం



ఏప్రిల్,25 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి షేక్ హుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం విద్యార్థి విభాగానికి అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మీ, షేక్ హుస్సేన్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు షేక్ హుస్సేన్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## లంకా, ఎంఎస్ఆర్ లకు విశ్వజనని జాతీయ పురస్కారం



మధిర ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆజాద్ రోడ్ లో గల చెందిన ప్రముఖ సామజిక సేవకులు, జానపద కళాకారుడు శ్రీ లంకా కొండయ్య కు, హెూమియో హాస్పిటల్ వాలంటీర్, గణిత ఉపాధ్యాయులు శ్రీ మేడేపల్లి శ్రీనివాసరావు లకు హైదరాబాద్ కు చెందిన విశ్వజనని ఫౌండేషన్ వారు సంస్థ ఏర్పాటు సందర్బంగా వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలు అందించిన వారికి ఇచ్చే అవార్డులలో భాగంగా సామజిక సేవా, కళారంగం లోని సేవలకు గాను లంకా కొండయ్య కు జాతీయ సేవా పురస్కారం మరియు విద్యారంగం, హెూమియో వాలంటీర్ సేవలకు మేడేపల్లి శ్రీనివాసరావుకు జాతీయ సేవా పురస్కారం అందించటం జరిగింది. ఈ సేవా పురస్కారాలు విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు మరియు సినీ నటి రాగిణి, తెలంగాణ మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మూవీ ఆర్టిస్ట్ కిరణ్ మరియు రామోజీ ఫిలిం సిటీ మేనేజర్ టి ఆర్ ఎల్ రావు, విశ్వజనని ఫౌండేషన్ అధ్యక్షులు బొగ్గవరపు బ్రహ్మానందం చేతులమీదుగా హైదరాబాద్ అబిడ్స్ సెంటర్, తిలక్ రోడ్ లోని తెలంగాణ సారస్వతి కళా పరిషత్ నందు ఈ అవార్డును ఆదివారం రాత్రి 11 గంటలకు ప్రదానం చేయటం జరిగింది. ఈ సందర్బంగా కొండయ్య, ఎంఎస్ఆర్ లు వారు ఒకవైపు ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ, మరొక వైపు తీరిక సమయాలలో సెలవుదినాలలో సమాజ హితం కోసం పాటుపడుతూ జనజాగృతికి కృషి చేస్తున్నారు. ఈ అవార్డు రావటం పట్ల ఖమ్మంజిల్లా తో పాటు మధిర నియోజకవర్గ ప్రముఖులు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు,వ్యాపారస్తులు ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు మరియు బంధు మిత్రులు కొండయ్యకు ఎమ్మెస్సార్ కి అభినందనలు తెలియజేశారు.

## పులమద్ది గ్రామంలో ఉపాధి హామీ పనుల తనిఖీ





వికారాబాద్ బ్యూరో 25 ఏప్రిల్ ప్రజా పాలన : గ్రామంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ ఎంపిడిఒ మల్ల సత్తయ్య హితవుపలికారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని పులమద్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీవో నాగరాజు పంచాయతీ కార్యదర్శి షాహేందర్ రెడ్డి వీఆర్ఏ వెంకటయ్య గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఉపాధి హామీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామంలో 13 వందల మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరమైన కందకాలు, భూమి చదును పనులను తనిఖీ చేశామని స్పష్టం చేశారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ ద్వారా ఉపాధి హామీ పనుల వివరాలను ఎంపీడీవో స్వయంగా మొబైల్ ద్వారా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ కూలీల హాజరును ప్రతిరోజు పంపించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించామని వెల్లడించారు. నర్సరీలో వివిధ రకాల 15000 మొక్కలను అని పేర్కొన్నారు. మొక్కలు ఏపుగా పెరిగేలా చూస్తున్నా వాచ్ మ్యాన్, ఎంపిఓ, కార్యదర్శిని అభినందించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు నెలకు సరిపడా గుడ్లు ఉన్నాయని వివరించారు. జి పి కి సంబంధించిన రిజిస్టర్ లన్ని సక్రమంగా నిర్వహించడం ప్రశంసనీయమని కొనియాడారు. బృహత్ పల్లె ప్రకృతి వనం లో భాగంగా 15వేల మొక్కలను నాటి కంటికి రెప్పలా కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని కార్యదర్శిని వాచర్ మాన్ ఆదేశించారు.

## అండర్ బ్రిడ్జి ని ఏర్పాటు చేసే అంత వరకు పోరాడుతాం:శాఖమూరి రమేష్



పాలేరు ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం లో గువ్వల గూడెం నుంచి ముజ్జుగూడెం వెళ్లే రహదారికి హైవే రహదారి అండర్ బ్రిడ్జి ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆందోళన.అండర్ బ్రిడ్జి ని ఏర్పాటు చేయకపోతే గ్రామంలో తమ తమ ఇళ్ల ఎదుట నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించిన గ్రామస్తులు. జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, గ్రామ రైతులతో పాటుగా. నిరసన దీక్షలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లో గూగుల్ లో కూడా భయం చాలా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాల..



పాలేరు ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో కొలికపొంగు నాగయ్య-బుచ్చమ్మ , కుమారుని రిసెప్షన్ వేడుకకు హాజరై,నూతన దంపతులు కొలికపొంగు సహదేవ-ప్రియాంక లను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, నేలకొండపల్లిటిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నాం బ్రహ్మయ్య, ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, వెంకట్ నారాయణ, పలువురు. నూతన. వధూవరులను ఆశీర్వదించారు.

## " ఫిష్ "ఫాండ్ నిర్మాణం పనులను ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్



బెల్లంపల్లి, ఏప్రిల్ 25 , ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామ పంచాయతీలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆదేశాల మేరకు ఉపాధిహామీ పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న ఫిష్ పాండ్ నిర్మాణ పనులను ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించిన మంచిర్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంపీపీ, గోమాస శ్రీనివాస్, సర్పంచ్ పొట్లపల్లి ఉమాదేవి, ఎంపీటీసీ, పొట్లపల్లి సుభాష్ రావ్, వార్డుసభ్యులు, చంద్రవెల్లి సహకార సంఘం డైరెక్టర్ అశోక్ , ఇతర ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ రాజేందర్ , ఏపీవో జీనత్, ఈ సి,అనిల్ , బి ఎఫ్ టీ, శ్రీకాంత్ , తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ సి పి కూతురు నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో సోమవారం నాడు జరిగిన బెల్లంపల్లి ఏ సి పి, ఎడ్ల మహేష్ కూతురి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో తాండూరు ఎంపీపీ ప్రణయ్ , కాసిపేట జడ్పీటీసీ చంద్రయ్య , వైస్ ఎంపీపీ విక్రమ్, భీమిని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నిరంజన్, బెల్లంపల్లి పట్టణ పార్టీ యువజన అధ్యక్షుడు సన్నీబాబు , శ్రావణ్ , వినయ్ , శ్యామ్ , తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షణే లక్ష్యం

## వక్ఫ్ భూములు అమ్మ వద్దు కొన వద్దు

## వికారాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు ఎజాస్ ఆఫ్రిది



వికారాబాద్ బ్యూరో 25 ఏప్రిల్ ప్రజా పాలన : వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు ఎజాస్ ఆఫ్రిది సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తులను కాపాడుతమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా మైనారిటీ స్మశాన వాటికల్లో డబ్బులు వసూలు చేయరాదు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బోర్డు ఆస్తులను కాపాడడానికి ఆక్రమణ దారులపై నిఘా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కొందరు మస్జిద్, దర్గాల భూమినీ తమ సొంత భూమిలా ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. ఇది ఎప్పటికీ వక్ఫ్ ఆస్తులేనని వెల్లడించారు. జిల్లాలో వక్ఫ్ ఆస్తులు 2,170 ఎకరాల భూమి ఉన్నదని వివరించారు. ఇవి చాలావరకు కబ్జాలు, అమ్మకాలతో వేలాది ఎకరాలు హరించుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులు అల్లా పేరిట పూర్వం చక్రవర్తులు, రాజులు, నవాబులు దానం యిచ్చిన భూములు అని గుర్తు చేశారు. పేద ముస్లింల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కొరకు ఈ భూములపై వచ్చే ఆదాయం వాడాలని వక్ఫ్ బోర్డు చట్టం చెబుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాతలు యిచ్చిన ఈ భూములన్నీ అమ్మే అధికారం ఎవరికీ లేదని చెప్పారు. కానీ కొందరు ముతావల్లీలు సైతం వక్ఫ్ ఆస్తుల అక్రమ వ్యాపారానికి, కబ్జాలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అని అన్నారు. కోట్లాది రూపాయల వక్ఫ్ బోర్డు భూములు కబ్జా దారుల కోరల్లో చిక్కి అన్యాక్రాంతమవుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. కంచే చేను మేసిన చందంగా సంస్థ ఆస్తులకు కాపలా ఉండాల్సిన కొందరు మసీదుల అధ్యక్షులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది అధికారులతో కలిసి ఈ దందాను కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ-జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ చేయబడిన ఆస్తులు సరియైన విధానంతో నడుస్తున్నాయా లేదా, విధి విధానాలను అనుసరిస్తున్నాయా లేదా, అని పర్యవేక్షిస్తుంది. వక్ఫ్ ప్రతిఫలాలు వాటి హక్కుదారులకు చేరుతున్నాయా లేదా అని పర్యవేక్షిస్తుంది. తగు రికార్డులను వక్ఫ్ గైజిట్ బుక్ లో ఉంచుతుంది. వక్ఫ్ మూలాలు, ఆదాయం, ఉద్యేశాలు, హక్కుదారులు మొదలగు వాటి గూర్చి ఈ రికార్డులలో పొందుపరుస్తుంది. వికారాబాద్ జిల్లాలో ఎవరైనా వక్ఫ్ భూములను కబ్జాచేసి అమ్మితే వారి పై క్రిమినల్ కేసు- చట్ట రీత్యాచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వక్ఫ్ ఆస్తులు కబ్జాకు గురైనట్లు ఎవరైనా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయువచ్చని అన్నారు. వక్ఫ్ బోర్డుకు సంబందించిన భూములను ఎవ్వరూ అమ్మొద్దు-కొనొద్దు తరువాత ఇబ్బందిపడుతారని పేర్కొన్నారు. ఎవరైన ఇలా చెస్తే మా దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.

### ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ల మమత..



తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో కలిసి గడ్డపారతో మట్టిని తవ్వి ప్రారంభించారు. పొలాల్లో సాగునీరు వెళ్లేందుకు పూడిక తీయడం ద్వారా రైతులతో పాటు కూలీలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వేణు, గ్రామస్తులు గుమ్మా వలరాజు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


### నూతన దంపతులకు సైదులునాయక్ ఆశీర్వాదం...



కొనిజర్ల, ఏప్రిల్ 25 (ప్రజాపాలన న్యూస్):కొణిజర్ల మండలంలోని జంపాల నగర్ గ్రామానికి భూక్యా సక్రు కుమారుడు రామారావు వివాహానికి వైరా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బాదావత్ సైదులు నాయక్ సోమవారం హాజరయ్యారు. అదేవిధంగా ఉప్పలచెలక గ్రామంలో గుగులోతు రాజా కుమార్తె వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలు, గుగులోతు నాగేశ్వరరావు, సంతూ, నరసింహారావు, ధరావత్ మాన్సింగ్, భూక్య సంజీవ్ నాయక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### కలకొడిమలో వైభవపేతంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం..

#### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సండ్ర..




తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో సోమవారం రాములోరు, శివలింగం విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ జడ్పిటిసి ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేదపండితుల మంత్రాలు, మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ వేలాదిమంది భక్తుల శివనామస్మరణతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠింప చేస్తుండగా భక్తులందరూ ఒళ్ళంతా కళ్ళు చేసుకుని వీక్షించారు. ధ్వజస్తంభం మహోత్సవం ఉండటంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఆంధ్ర సరిహద్దులో ఉండటంతో ఏపీ నుండి కూడా బంధువులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గత నాలుగు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఐదవ రోజు దేవాలయాలు ప్రారంభించి, వేలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రజలందరూ నూతన వస్త్రాలు ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనుకున్న అంచనా కంటే భారీగా భక్త జనసందోహం రావటంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. భానుడు భగభగ మండుతున్నప్పటికీ భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా స్వామివారికి దర్శించుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, జడ్పీటీసీ ప్రమీల దంపతులు స్వాగతం పలికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

### కేపీహెచ్ బీ పోలీసుల వైఖరిపై మాదాపూర్ డీసీపీకి జర్నలిస్టుల ఫిర్యాదు



ప్రజాపాలన (ఏప్రిల్ 25) శేరిలింగంపల్లి -న్యూస్ ::దిశ దినపత్రిక శేరిలింగంపల్లి ఇంఛార్జీ తుడుం భూమేష్ పై కేపీహెచ్ బీ పోలీసులు అనుచితంగా వ్యవహరించిన తీరుపట్ల నిరసన వ్యక్తం చేసిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు సోమవారం మాదాపూర్ డీసీపీ శిల్పవల్లికి ఫిర్యాదు చేశారు. కేపీహెచ్ బి పోలీసుల వైఖరిపై సమగ్ర విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధం లేని కేసులో భూమేష్ ను ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఒక ఉగ్రవాది మాదిరిగా అతని ఇంటి దగ్గర రెక్కీ నిర్వహించి, మరీ అతన్ని ఇంటిలో నుండి కిడ్నాప్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్తలు రాయడమే నెరమనే విధంగా రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు జర్నలిస్టుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభం అయిన జర్నలిస్టులను అణిచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇదే విధంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్త జర్నలిస్టులం ఏకమై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు సమర్పించిన వారిలో జర్నలిస్టులు లక్ష్మీనారాయణ, కొండా విజయ్ కుమార్, వినయకుమార్ పుట్ట, మల్లేష్ గౌడ్, రాజేష్, అనిల్, వరుణ్, సాల్వేడర్ టిల్లు, హేమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బస్వరాజు, లక్ష్మణ్, వెంకటేశ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ప్రసాద్, యాకయ్య, హరికృష్ణ, సాగర్ రెడ్డి, కొండల్ రెడ్డి, అశోక్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత బందు అర్హులైన అందరికి ఇవ్వకుంటే తెలంగాణా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం: కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వేస్లీ




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండల కేంద్రంలో కెవిపిఎస్ అధ్వర్యంలో నిర్వహించిన దళిత బంధు ప్రతి కుటుంబానికి, డబుల్బెడ్రూం ఇండ్లు, ఉచిత కరెంటు ఇ వలని ముఖ్య అతిథిగా. పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్వెస్లి రాష్ట్రంలో దళితులు ఎద్రుకుంటున దళిత సమస్యలపైన అనేక అంశాలపైన ప్రసంగించారు. కెవిపిఎస్ .జిల్లా కార్యదర్శి బొడ సమేల్ తెలంగాణ రాష్ట్ర %శీ% ఏర్పడి 7 స లలో దళితులకు ఒరిగింది ఏమి లేదని దలితుని ముఖ్యమంత్రినీ చేస్తానని నమించి మోసం చేశాడని అన్నారు. వృత్తిదారుల సంఘం రాష్ట్ర గ్రవా అధ్యక్షుడు పగడాల యదన్న మాట్లాడుతూ పలేపకృతి ,స్మశాన వాటికల పేరుతో దళితుల బుములు తెలంగాణ ప్రభుత్వం గుంజుకోడం జరిగింది. అని మాట్లాడడం జరిగింది. వివిధ గ్రామాల్లో నుంచి వచ్చి ప్రజలు దళిత బంధు ధరకాస్తు ఫార్మ్ ఎంపీడీవో కి ఇవడం జరిగింది. దీనికి స్పందించిన ఎంపీడీవో సానుకూలంగా స్పందించి ధరకాస్తు ఫార్మ్ కలెక్టర్ కి పంపిస్తా అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, కొండు గారి బుచయ్యా,బర్రి శ్రీను,గడ్డం యాదగిరి ప్రజా సంఘాల నాయకులు ఎంపీటీసీ శేఖర్ రెడ్డి ,దాద్పల్లీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, రైతు సంఘాల నాయకుడు కర్నాటిశ్రీనివాస్ రెడ్డి,శ్యామ్ సుందర్,పోచామొని కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు రాజు, బగ్గరాములు,గోపాల్,నుకం రవి,,అవుల యాదయ్య , బర్రు సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

### కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోగల మన్నెగూడలో.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో కెవిపిఎస్ నూతన గ్రామ కమిటీ ఏర్పడింది. మన్నెగూడ కివిపిస్ గ్రామ అధ్యక్షులు కొండి శంకర్. ఉపాధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఇ జంగయ్య సహాయ కార్యదర్శి మంజుల . ఈ కమిటీ 15 మందితో ఏర్పడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరత్ .కేవీపిస్ జిల్లా నాయకులు ఇల్లూరి భాస్కర్ హాజరు కావడం జరిగింది... వాళ్లు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి ప్రతి కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ కల్పించాలి రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరక పోగా దళిత బంద్ కూడా నియోజకవర్గానికి 100 చొప్పున ఎట్లా ప్రకటిస్తాడు. ... అది కరెక్ట్ కాదు అని రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు సంబంధించిన అప్లికేషన్స్ చేస్తూ ప్రతి ఒక్కరికి దళిత బందు కల్పించాలని అలాగా చేయని తరుణంలో ప్రజలందరిని ఏకం చేసి ... ప్రతి మండల్ ఆఫీస్ ముందర ధర్నా చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమానికి హాజరైన కెవిపిఎస్ మండల నాయకులు బి. మాల్యాద్రి, కే. కుమార్, తదితరులు పాల్గొన్నారు

### చలివేంద్రం ప్రారంభించడం జరిగింది కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ,శివకుమార్




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని. కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ ఫౌండేషన్ లో భాగంగా అర్చన బిల్డర్స్ డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మన ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టిపిసిసి సెక్రెటరీ. శ్రీ కొత్త కుర్మా శివ కుమార్ అన్న , తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మరియు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్ . ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వెంకట రమణ మరియు ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సిహెచ్ సత్య సుబ్రహ్మణ్యం , కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి మరియు రేవళ్ళ యాదగిరి మరియు సంజీవరెడ్డి భాస్కర్ రావు. నరేందర్ రెడ్డి మరియు కృష్ణ . ఇందూరి చెన్నయ్య, ఈ రవి, సి.హెచ్ కిషన్, కే రఘునాథ్ యాదవ్, . అజయ్ గౌడ్, బడ్డీ సైదులు,శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రూ24 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాపాలన ప్రతినిధి):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్లోని పెంటారెడ్డి కాలనిలో రూ10 లక్షలు మరియు ఎస్సీ బస్తీలో 14 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో అండర్ డ్రైనేజి పనులను స్థానిక కార్పొరేటర్ చీరాల నరసింహా, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ లతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చినిగల్ల సంతోష్, ఉద్యమ నాయకులు ఉప్పరి విజయ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చినిగల్ల కుమార్, ప్రధాన కార్యదర్శి చీరాల జంగయ్య, కె నర్సింహా, చెంచల నర్సింగ్ రావు, శంకర్ స్వామి, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు చక్లం శ్రీనివాస్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

### అ"పూర్వ" కలయిక..



తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజాపాలన న్యూస్): ఒకప్పుడు వారిద్దరూ ఒకే పార్టీలో ఉన్నారు. రాజకీయ సమీకరణలు మార్పుతో ఒకరు పార్టీని వీడి తెదేపా కండువా కప్పుకున్నారు. మరొకరు సిపిఎం పార్టీలోనే ఉన్నారు. అయినా కూడా ఏ ఎన్నికలు జరిగినా మద్దతు ఇచ్చేవారు. ఒకరు విషయాల్లో మరొకరు తమ తోడ్పాటునందించే వారు. ఈ నేపథ్యంలో సోమవారం కలకొడిమ లో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్టలో ఇరువురు కలుసుకున్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ లో ఉన్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తల్లాడ మాజీ జడ్పీటీసీ తాతా భాస్కర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను తాతా భాస్కరరావు తన ఇంటికి ఆహ్వానించగా తర్వాత వస్తానని చెప్పి ఎమ్మెల్యే వెళ్లారు. ఇరువురు అపూర్వ కలయికతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో నవ్వులు పూయించాయి.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆశ

ఇంకా తెల్లవారలేదు. నిద్రలేచాను. అలికిడికి గంపకింద కోళ్లు కొక్కురో కొక్కురోకో అన్నాయి. కొన్ని పుంజులు కొక్కురో కొక్కురోకో అన్నాయి. లేచి అంపులకాడికి పోయి బొగ్గుతో పండ్లు తోముకున్నాను. మొఖంమీద నీళ్లు చల్లుకొని తుడుచుకున్నాను. నిద్రమబ్బు వదిలిపోయింది. నిన్నటినుంచి చదువుతున్న విశ్వనాథగారి 'చెలియలికట్ట' పుస్తకం తీసుకున్నాను. కందిల్ వెలిగించాను. పక్కబట్టలు జరిపి చాపలో బోర్లా ముడుచుకొని పడుకొని కందిల్ దగ్గరగా పుస్తకం పెట్టుకొని చదువుతున్నాను.

'శ్రీరాములూ! లేచినవా!' అంటూ తాత గొంతు వినపడింది.

'లేచిన తాతా!' అంటూ తలుపుతీసి కందిల్ తీసుకుని అరుగుమీదికి వచ్చాను. తాత నా మొఖంలోకి తీరిపార చూసి సాయంత్రం వరకు వస్తా అంటూ బట్టలమూట భుజానికి వేసుకొని బయలుదేరాడు. అమ్మ లేచింది. తమ్ముడు మంచంలో అటూ ఇటూ పొర్లాడు.

'లెవ్వురా గోపాల్ లెవ్వు' అని తమ్ముడ్ని లేపింది అమ్మ.

'ఇవ్వాల శుక్రవారం పెండ తీసుకురాపో' అని పురమాయించింది.

పెండ తీసుకురావడం ఇప్పుడు తమ్ముడు వంతయింది.

అమ్మ వాకిలి ఊడిచింది. బిందెల్లోని పాతనీళ్లు పందిరిదగ్గర ఉన్న చెట్లపాదులకు పోసింది. బిందె, బక్కెట్టు తీసుకొని నేను బాయికాడికి నడిచాను. అమ్మ అలుకు కుండలో ఎర్రమట్టి వేసి అలుకుపిడచతో తిప్పి, పెండ ఉంటే కలిపి అరుగు అలుకుతున్నది. నేను నీళ్లు చేది బక్కెట్లలో పోస్తున్నాను. నర్సమ్మ అత్త లేచినట్టు ఉంది. గంప తీసుకుని పెండకు బయలుదేరింది. ఆనందం బాయికాడ స్నానం చేద్దామని వచ్చాడు. వంతులవారీగా చెరో బక్కెట్టు నింపుకుంటున్నాము. అమ్మమ్మ గిన్నెలు తెచ్చి బాయికాడ పడేసింది. తెల్లవారింది. గిన్నెల చప్పుడువిని పందులు ఉరుకుతూ వచ్చాయి. హడీ అంటూ అదిలించింది అమ్మమ్మ. మామ లేచినట్టున్నాడు. 'ఇంకా అలుకు జల్లలేదా!' అంటూ అటూ ఇటూ చూశాడు. వాకిట్లో తొందరగా అలుకు చల్లితే ఎండ పొద్దెక్కకముందే పడుగు చాపి సరి చేద్దామని మామ ఆలోచన. అలుకు చల్లంగనే సరిచేస్తూ, పొక్కిలి చేస్తాడని అమ్మ గుణుగుడు.నీళ్లు చేది స్నానం చేసి వచ్చాను. తమ్ముడు అప్పటికి పెండ తెచ్చాడు. అమ్మ అలుకు చల్లింది. కస్తూరి గణేశం పాలు తెచ్చాడు. అమ్మ ఇత్తడి గ్లాసులో పాలు తీసుకుంది. పొయ్యిమీద చాయి కోసం నీళ్లు మరుగబెట్టింది. తమ్ముడు మొహం కడుక్కుంటున్నాడు. గంపకింది కోళ్లను వదిలిపెట్టింది అమ్మ. పరుగుపరుగున వాకిట్లోకి వచ్చాయి. వాకిట్లో అక్కడక్కడ కనపడుతున్న గింజలను పొడుసుకొని తింటున్నాయి. ఆనందం రెడీ అయి కూరగాయలకు బయలుదేరాడు. ఆనందంకు కళావతితో పెళ్ళయి రెండేండ్లయినా ఇంకా కాన్పు కాలేదు. కూరగాయలకు బయలుదేరాడు. కళావతి బీడీ ఆకులు కటకటా అంటూ కట్ చేస్తున్నది. ఆనందం తమ్ముడు జగన్ లేచి ముంత తీసుకొని చెట్లల్లోకి వెళ్లాడు. అప్పుడే ప్రభాత్ శాఖ అయిపోయినట్టుంది. జెండా గద్దె తెచ్చి అరుగుమీద పెట్టారు. చాయి తాగి లైబ్రరీలో పత్రికలు చూడడానికి బయలుదేరాను. అలా రోజులు గడుస్తున్నాయి. ఎవరి బతుకులు వారిది. ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీని రెండుగా చీల్చింది. తనకు ప్రధానమంత్రి కావడానికి దారి సుగమం చేసిన కామరాజ్ నాడార్‌తో సహా నిజలింగప్ప, నీలం సంజీవరెడ్డి, మొరార్జీ దేశాయ్ తదితర సీనియర్ నాయకులందరిని సిండికేట్ అని వెలివేసింది. దేశవ్యాప్తంగా అలజడులు, ఆందోళనలు సాగుతున్నాయి. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ అంటూ ముందుకు తెచ్చింది. ఉద్యోగాలు చేసేవాళ్లు చేస్తున్నారు. ఉద్యోగాలకోసం చూసేవాళ్లు చూస్తూనే ఉన్నారు. మా వెంకటాపురం చిన్నాన్న కడెం ప్రాజెక్టు క్యాంపులో కిరాణా బట్టల షాపు ముగ్గురూ కలిసి నడిపిస్తున్నారు. మా అన్న ఎక్కడో పని చేసుకుంటూ బతుకుతున్నాడు. రాజనర్సయ్య బట్టల షాపులో కూర్చుంటున్నాడు. బట్టల షాపు తీస్తూనే ఉన్నాడు. చదువు కంటిన్యూ అవుతున్నవాళ్లకు వేరే ఆలోచన లేదు. చదువు ఆగిపోయినవాళ్లకే రకరకాల ఆలోచనలు. నిరుద్యోగం. ఉద్యోగం ఇస్తామనేవారు లేరు. అనుమాండ్ల సత్యనారాయణ సీనియర్. చాయి టేలా జవహర్ టాకీస్ ఎదురుగా నడుపుకుంటున్నాడు. ఇబ్రహీం పాత బస్టాండ్‌లో పాన్‌టేలా నడుపుతున్నాడు. నాగయ్య దారంవాళ్ల పెట్రోల్ బంకు దగ్గర టేలా నడుపుతూనే ఉన్నాడు. నేను 'జాగృతి', 'ఆర్గనైజర్' పత్రికలు తెప్పించి పంచుతూనే ఉన్నాను. ఆర్. గంగాధర్ చిన్న చిన్న మెకానిక్ పనులు చేస్తూనే ఉన్నాడు. మిన్నేని విద్యాసాగర్‌రావు, లింగంపెల్లి లక్ష్మారెడ్డి, ధరూర్ క్యాంపులో ప్రభాత శాఖ నడుపుతూనే ఉన్నారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# అనుమతులు లేకుండానే ప్లాట్ల వ్యాపారం





మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 25, ప్రజాపాలన : అనుమతులు లేకుండానే ప్లాట్ల వ్యాపారం జిల్లా కేంద్రంగా కొందరు రియల్ వ్యాపారులు భూ దందా జోరుగా సాగిస్తున్నారు. రియల్ వ్యాపారాలు ప్రభుత్వ నిబంధనలు త్రుంగలో తొక్కి , ప్రభుత్వ ఖజానాకు గండి కోడుతూ అమాయక ప్రజలను మోసం తీస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని, లే అవుట్ లేకుండా ప్రభుత్వ అనుమతులు, నిబంధనలు పాటించకుండా ప్లాటింగ్ చేసి అమాయక ప్రజలను చూసి అంటకడుతిన్నారని అన్నారు, ఇట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపాలిటీ కమిషనర్ కు సోమవారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సదర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ యథేచ్ఛగా ప్లాట్ల వ్యాపారం చేస్తున్నా,అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించడంతో రియల్ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి.మంచిర్యాల జిల్లా మంచిర్యాల మండలం గరిమ్మిల్ల శివారు సర్వే నంబరు 683,684/6 లో దాదాపు రెండు సర్వే నంబర్లలో 35 ఎకరాల 34 గుంటల భూమి విస్తీర్ణం కలిగి ఉంది. రియల్ వ్యాపారులు పట్టా భూమి పేరిట సర్వే నంబరు 683, 684/6 లో కొంత భూమిని కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను, వ్యవసాయేతర భూములుగా మార్చి మల్టీ కలర్ బ్రోచర్ తో అన్ని అనుమతులు ఉన్నాయని, ప్రజలను మభ్యపెడుతూ సుమారుగా 102 ప్లాట్స్ ఏర్పాటు చేసి అధిక ధరలకు గజం భూమి ఆరు వేల నుండి పది వేల వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, గతం లో సర్వే నంబరు 683 పై కోర్టు కేసు ఉన్నాట్ల , స్థానికులు అంటున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని, చర్యలు తీసుకుంటామని చెప్పుతున్నా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రాన్ని అనుకొని ఉన్న మున్సిపాలిటీ లలో జోరుగా అనుమతులు లేని రియల్ వ్యాపారం దిన దిన అభివృద్ధిగా సాగుతుంది, ఇట్టి అనుమతులు లేని వెంచర్స్ పై అధికారులు, రాజకీయ నాయకులు సహితం అధిక ప్రేమ చూపిస్తున్నారని, రియల్ వ్యాపారులకు అండగా ఉండి ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు తోట రాజేష్ , చేరాల వంశీ,బచ్చలి ప్రవీణ్,పురెళ్ళ నీతిష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్, ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నిస్తుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం లో జరిగిన మన ఊరు – మన బడి కార్యక్రమం లో పాల్గొని పాఠశాలల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగా మన ఊరు – మన బడి పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్య అందించాలని అందుకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించారానీ చర్యలు చేపట్టిందన్నారు. మన ఊరు – మన బడి తో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారనున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యలోనే కొత్త ఒరవడి మన ఊరు – మన బడి అని తెలిపారు. భవిష్యత్తు లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే అవకాశం కోసం ఎదురుచూసే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి అవసరమైన మరమ్మతులు చేయడం , డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు పూర్తి స్థాయిలో చదువుకునే వాతావరణాన్ని కల్పించడం, ఎన్ రోల్మెంట్ విద్యార్థుల హాజరు శాతం పెంచడం నాణ్యమైన విద్యాబోధన కల్పించడం లాంటి అంశాలే మన ఊరు – మన బడి ముఖ్య ఉద్దేశ%శీ% అని కొనియాడారు. సామాజిక విప్లవంలా పాఠశాలల అభివృద్ధి జరుగుతోందని దీనితో పూర్తిగా పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు,పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పూర్వీకుల మూలాలను నేటితరానికి పరిచయం చేయాలి: పెద్దపాక వెంకటేశ్వర్లు



బోనకల్ , ఏప్రిల్ 25 ప్రజాపాలన ప్రతినిధి: మన పూర్వీకుల మూలాలను నేటితరానికి పరిచయం చెయ్యాలని,ఉమ్మడి కుటుంబాల వలనే విలువలుతో కూడిన జీవన విధానం సాధ్యమవుతుందని అదిశగా ముందుకు వెళ్లిన నాడే సామజిక భద్రత సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చిన వారమవుతామని పెద్దిపాక వేంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలో జానీకీపురం పి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు, కాగా ఐదు తరాల కుటుంబాల ఆత్మీయులు అపూర్వ కలయిక ఆదివారం రాత్రి పి ఎన్ ఆర్ గార్డెన్ లో కనువిందు చేసింది.ఐదు తరాల ఆనవాళ్లను పెద్దలు గుర్తుచేసుకొంటూ తాత ముత్తాతల వంశ మూలాల జ్ఞాపకాలను, చరిత్ర సత్యాలను బందు మిత్రులకు తెలియజేసారు.ఆత్మీయుల సందడిలో మోహాలు మెరిసిన తారాజువ్వలా వెలుగుల హరివిల్లయి పలకరింపుల పులకరింతలో పరవళ్లు తొక్కిన వరద గోదారల్లే కనువిందు చేశారు. పిల్లకాలువను నది తనలో కలుపుకున్నట్టుగా ఆత్మీయ ఆలింగనంతో ఒకరికొకరు హక్కున చేర్చుకొన్నారు. ఆప్యాయత తో ముచ్చటించి కొందరు అభిమానపు జడివానలో తడిసి ముద్దయినారు.ఒకరు కాదు ఇద్దరు కాదు సుమారు 600 మంది అనూహ్య రీతిలో ఆత్మీయుల సమ్మేళనంలో పాల్గొన్నారు.మధ్య మధ్యలో చిన్న పిల్లలు నృత్యలతో సభా ప్రాంగణం మారు మ్రోగింది వెన్ను విరిచి విప్పారిన కంకిలా ఆప్యాయత, అనురాగాలు మధ్యన వారి మనసులు మురిసిపోయాయి. ఐదు తరాల క్రితం గార్లపాటి కోటయ్య బిచ్చమ్మ సంతానము ఇంతింటై వాటుడింటై అన్నట్టు గార్లపాటి,అంభోజీ, కోట,అంతోటి, పెద్దిపాక ఇంటిపేరుతో వటవృక్షమైన పలు కుటుంబాలను వేదికమీద కుటుంబాల వారీగా పరిచయం చేసి మెగా ఫ్యామిలీ ల ఫోటోలు దిగారు,నిర్వాహకులు,భోజన కార్యక్రమాల అనంతరం పెద్దలను ఘనంగా సన్మానించారు.నిర్వాహక కమిటీ సభ్యులుగా అంతోటి తిరుపతిరావు, కోట. ము కుటుంబరావు, పెద్ద పాక. వెంకటేశ్వర్లు, కోట దావీద్, ఏం గల అమరయ్య ,అంతోటి వెంకటేశ్వర్లు, అంతోటి సూర్యం, కోట శ్రీను, అంతొటి. శ్రీరాములు,అంబోజి. శ్రీను, గార్లపాటి. నాగేశ్వరావు మొదలగు వారు వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో కలకోట సర్పంచ్ యంగల దయామణి, జానికిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఐదు తరాల కుటుంబాలలో ఉద్యోగస్తులు,ఐదుతరాల పెద్దలు పిల్లలు వివిధ పదవులలో ఉన్నవారు పాల్గొన్నారు.

## ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం





మధిర ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనిత్యం రద్దీగా ఉన్న ఏరియా లో ఇలాంటి కార్యక్రమం చేయటం శుభ పరిణామమని ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో మంచిది ఆదరణ ఉంటుందని ఈ కార్యక్రమం చేసిన ఆదరణ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారుమధిర లో ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాబీర'స్ మిడ్ స్ట్రీట్ అబ్దుల్ బ్రదర్స్ ఆజాద్ యూత్ ఫౌండేషన్ మహాదేవపురం ఆర్థిక సహకారంతో మధిర బస్టాండ్ ఆవరణలో ఎంపీడీఓ విజయ భాస్కర్ రెడ్డి చేతులమీదుగా డిపో మేనేజర్ స్ దేవదానం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోలి బెజవాడ రవి మధిర సేవా సమితి ప ల్లబోతుల ప్రసాద్ కోమిటిడి శ్రీనివాసరావు వాసవి క్లబ్ చల్ల సత్యనారాయణ బాణాల ఫౌండేషన్ శంకర చారి జి ఆర్ పి పోలీస్ ఉదయ కుమార్ ఆర్ పి ఎఫ్ వెంకన్న పకిరయ్య ట్రాఫిక్ సూపర్వైజర్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

## సేవకు దక్కిన పురస్కారం



మధిర ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జరిగిన హైదరాబాద్ అవార్డు దక్కినమధిర సేవా సమితి సభ్యులు గత20 సంవత్సరాల క్రితం లిమధిర సేవా సమితి స్థాపించిలి కుల, మత, రాజకీయాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ మధిర ప్రజల మన్నలను పొందిన లిమధిర సేవా సమితిలి కి జాతీయస్థాయి పురస్కారం పొందటం అభినందనీయం.హైదరాబాదులో లివిశ్వజనని ఫౌండేషన్‌లి వారి ఆధ్వర్యంలో లివిశ్వజనని జాతీయ సేవా రత్నలి అవార్డు పొందటం మధిర ప్రాంత ప్రజలకు గర్వకారణం. ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని లివిశ్వజనని ఫౌండేషన్‌లి వారు మధిర పట్టణంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి మధిర సేవా సమితి అధ్యక్షులు లిపల్లపోతూ ప్రసాదరావు,లి ఉపాధ్యక్షులు లికొమిటీడీ శ్రీనివాసరావులి పబ్లిక్ రిలేషన్ చైర్మన్ లిషేక్ జహంగీర్‌లి లకు లివిశ్వ జనని జాతీయ సేవా రత్నలి అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ లిఉప్పల శ్రీనివాస్ గుప్తాలి సినీ నటులు లిరాగిణి,కిరణ్, కార్తికేయలి రామోజీ ఫిలిం సిటీ జనరల్ మేనేజర్ లిటి ఆర్ ఎల్ రావు,లి లిమామిడి అనిత రెడ్డిలి మరియు విశ్వ జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు లిబ్రహ్మానందంలి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా లిపల్లపోతూ ప్రసాదరావులి మాట్లాడుతూ మధిర పట్టణంలో మధిర సేవా సమితి స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ముందు ముందు కూడా మధిర సేవ సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్నలను పొందుతాం అన్నారు.

## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహకారంతోరాయపట్నంఅభివృద్ధి



మధిర ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో రాయపట్నం సోమవారం నాడు ప్రవేశపెట్టినజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతోగ్రామ సర్పంచ్ నంద్రు సుశీల ఆధ్వర్యంలో హిందూ ఎస్సీ స్మశాన వాటికకరెంటు లైన్ ఏర్పాటు చేయడం జరిగినది సర్పంచ్ మాట్లాడుతూగతంలో కొంతమంది మరణించిన తర్వాత సాయంత్రం రాత్రిపూటా బ్యాటరీ లైట్లతో ముళ్ళకంప మధ్య నడుచుకుంటూ దారి కనపడనీ పరిస్థితుల్లో భూస్థాపన కార్యక్రమాలు చేసినాము ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్మశాన వాటికలు బాగు పడ్డాయని పతి స్తంభానికి వీధిలైట్లు రాత్రిపూట వెలుగుతాయి అని గర్వంగా చెబుతున్నాను ఎన్నడూ లేని ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పనులు ఎన్నో కార్యక్రమాలు చేసినాము ఎస్సీ స్మశాన వాటిక వీధిలైట్లు వేయటం వల్ల గ్రామస్తులు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలుమరియు మధీర మండల పరిషత్ ఎంపీడీవో ఎంపీపీ యు ఆర్ డి ఓమరియు కరెంటు డిపార్ట్మెంట్ %ూణ ాూజు% లైన్మెన్ చొరవతో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కార్యదర్శి ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు సురేష్ వెంకటేశ్వర్లు జాలమ్మ కృష్ణవేణి గారు రవి రేణుక బ్రాహ్మణి నాగేంద్ర సాంబయ్య వెంకటయ్య కొండయ్య భద్రయ్య గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు జరుపుకొన్న కంచిపోగు శ్రేష్ఠ జాస్మిన్



మధిర ఏప్రిల్ 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు సేవా సదనం లో డాక్టర్ వసంతమ్మ సేవా సదనం లో మాటూరు ఉన్నత పాఠశాల బౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ కంచిపోగు ఆదాము కుమార్తె చిన్నారి కంచిపోగు శ్రేష్ఠజాస్మిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. అనంతరం లిమానసిక దివ్యాంగుల మధ్య శ్రేష్ఠ జాస్మిన్ జన్మదిన వేడుకలులి ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీ కంచిపోగు ఆదాము మాట్లాడుతూ మానసిక దివ్యంగుల మధ్య నా కుమార్తె జన్మదినవేడుకలు జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జన్మదిన వేడుకలకు చేసే విధా ఖర్చుతో 10 మంది నిరుపేదల ఆకలి తీర్చవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కంచిపోగు ముత్తయ్య, కంచిపోగు ఆదాము, ప్రమీల, విశిష్ట దీప్ వారి కుటుంబ సభ్యులు సేవా సదనం కేర్ టేకర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## దుబాయ్ లో ఆ ఇద్దరి సీక్రెట్ భేటీ దేనికోసం?



మహేష్ నటించిన 'సర్కారు వారి పాట' మే 12న విడుదల కానుంది. అంటే కనీసం రెండు వారాల సమయం కూడా లేదు. ఈ మూవీ ప్రమోషన్స్ కి ఇది కీలక సమయం. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి ఆకస్మికంగా సూపర్ స్టార్ మహేష్ విదేశాలకు ప్రయాణమవ్వడం హాట్ టాపిక్ గా మారింది. ఆదివారం నాడు సూపర్ స్టార్ మహేష్ దుబాయ్ కి వెళుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించడంతో రకరకాల గుసగుసలు వైరల్ అయిపోతున్నాయి. ఈ ప్రయాణం ఒంటరిగా కాదు.. తనతో పాటే దర్శకధీరుడు రాజమౌళి జాయిన్ అవుతున్నారన్న టాక్ వినిపించింది. ఇక మహేష్ – రాజమౌళి చిత్రం స్క్రిప్టు పనులు సాగుతుండగా.. వచ్చే ఏడాది ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రం సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పటికే పలు కథలను రాజమౌళి మహేష్ కి వినిపించినా ఏదీ ఖరారు చేయలేదన్న టాక్ ఉంది. దీంతో ఆ ఇద్దరూ సీరియస్ గా ఇకపై తమ ప్రాజెక్ట్ పై దృష్టి సారిస్తారని కథా చర్చలు సాగించేందుకే ఇప్పుడు దుబాయ్ వెళుతున్నారని గుసగుస వినిపిస్తోంది. ఇక ఆ ఇద్దరితో పాటు రచయితల బృందం కూడా దుబాయ్ వెళుతున్నారా? అన్నదానికి సమాధానం రావాల్సి ఉంది. 'సర్కారు వారి పాట' డబ్బింగ్ సెషన్స్ ప్రమోషనల్ ఈవెంట్ లలో పాల్గొనాల్సిన మహేష్ దుబాయ్ కి ఆకస్మిక పర్యటనను ఖరారు చేయడం వల్లనే ఇన్ని సందేహాలు నెలకొన్నాయి. అయితే ఈసారి షార్ప్ గా పర్యటన ముగించి తిరిగి సర్కార్ వారి ప్రమోషన్స్ లో పాల్గొనేందుకు మహేష్ వెనక్కి వస్తారట. ఇక ఏదైనా సినిమాని ప్రారంభించే ముందు కానీ చిత్రీకరణ పూర్తయిన అనంతరం కానీ వెకేషన్స్ కి వెళ్లి రిలాక్సయ్యే అలవాటు మహేష్ కి ఉంది. ఈసారి తన కుటుంబంతో కలిసి దుబాయ్ వెళుతున్నట్టుగా లేదు.

## పుష్ప 2లో మరో సీనియర్ హీరో.. క్యారెక్టర్ అదే !



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప– ది రైజ్' చిత్రం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పుష్ప రాజ్ గా అల్లు అర్జున్ అద్భుతంగా నటించాడు. బన్నీ నటన చూసి సాధారణ ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు కూడా ఫిదా అయిపోయారు. అయితే ప్రస్తుతం పుష్ప 2 కోసం బన్నీ ఫుల్ బిజీగా ఉన్నాడు. కాగా పుష్ప 2 పై ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. పుష్ప 2 లో మరో సీనియర్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ ఉందట. ఆ క్యారెక్టర్ లో బాలీవుడ్ సీనియర్ సునీల్ శెట్టి నటించబోతున్నాడని తెలుస్తోంది. ఏది ఏమైనా 'పుష్ప సినిమాలో అల్లు అర్జున్ యాక్టింగ్ ఓ రేంజ్‌లో ఉంది. పుష్పరాజ్ లాంటి పాత్రను స్టార్ హీరో చేసి మెప్పించడం చాలా రిస్క్. బన్నీ ఆ రిస్క్ ను బాగా హ్యాండిల్ చేశాడు. ఇక ఈ సినిమాలో సమంత తన డాన్స్‌తో, అలాగే రష్మిక తన నటనతో కేక పెట్టించారు. దేవిశ్రీప్రసాద్ కూడా తన మ్యూజిక్ తో మైండ్ బ్లాంక్ చేశాడు. పుష్ప 2 కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# లోడెడ్ వెపన్స్ లా దూసుకొస్తున్న చిరు-చరణ్!



'ఆచార్య' రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. విడుదలకి ఇంకా నాలుగు రోజులే సమయం ఉంది. దీంతో మరోవైపు ప్రచారం జోరుగా సాగుతోంది. తండ్రీ-కుమారులు చిరంజీవి-రామ్ చరణ్ లు ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. మొదటిసారి ఈ త్రయం వెండి తెరపై కీలక పాత్రలో మెప్పించడానికి రెడీ అవుతున్నారు. గెస్ట్ రోల్ గా ఎంటర్ అయిన పాత్ర సినిమాలో ఆద్యంతం ఆకట్టుకోవడమే కాక నిడివి కూడా ఎక్కువగానే ఉంటుందని తెలుస్తోంది. డాన్సుల విషయంలో తండ్రితోనే తనయుడి పోటీకి సై అన్నాడు. చిరంజీవి 'ఆచార్య' పాత్ర పోషిస్తుంటే.. అందులో ఆచార్య శిష్యుడు సిద్ధ పాత్రలో నటిస్తున్నాడు. ఈ రెండు పాత్రల యాక్షన్ ఎపిసోడ్స్ సినిమాలో ప్రత్యేక ఆకర్షణ నిలుస్తాయని తెలుస్తోంది. కొరటాల మార్క్ సెన్సిబుల్ యాక్షన్ తో ఆద్యంతం ఆకట్టుకుంటారని అంచనాలు నెలకొంటున్నాయి. తాజాగా చిరంజీవి-చరణ్ కొత్త పోస్టర్ ఒకటి రిలీజ్ అయింది. ఇందులో చరణ్-చిరంజీవిలను ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్ లో రిలీజ్ చేసారు. ఆ పోస్టర్ చూసిన తర్వాత సినిమాలో ఇలాంటి యాంగిల్ కూడా ఉంటుందా? అన్న సందేహం రాక మానదు. అవును తండ్రీ కొడుకులిద్దరు ఆర్మీ వార్ దుస్తుల్లో యుద్ధానికి సంసిద్ధమైనట్లు రివీల్ చేసారు. ఓ కొండ ప్రాంతంలో వెనుక జీపులు..ముందు ఆచార్య..సిద్ధలు షర్ట్ మడతెట్టి యెగ్రసివ్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ దుస్తుల్లో చిరు- చరణ్ లు లోడ్ చేసిన గన్స్ లా హైలైట్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇప్పటివరకూ చరణ్-చిరు లుక్ లు ఒక యాంగిల్ లోనే హైలైట్ అయ్యాయి. ధర్మస్థలి కోసం హీరోలిద్దరి పోరాటాన్ని నక్సల్స్ దుస్తుల్లో హైలైట్ చేసారు. తాజాగా కొత్త పోస్టర్ తో సినిమాలో అంతకు మించి స్పెషల్ ఉందని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమాని దాదాపు 150 కోట్ల బడ్జెట్ తో నిర్మించినట్లు సమాచారం. కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ- మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిరంజన్ రెడ్డి- అవినాశ్ రెడ్డి నిర్మాతలు. మణిశర్మ సంగీతం అందించారు. పూజాహెగ్డే చరణ్ కి జోడీగా నటించింది. సంగీత కీలక పాత్ర పోషించారు.

## ఏలియన్ వేశంలో తిరుగుతున్న స్టార్ హీరోయిన్ భర్త..




ఈమధ్య ముంబయిలో ఒక వ్యక్తి ఏలియన్ వేశంలో తిరుగుతున్నాడు. అతడు మీడియా కంట పడకుండా ఏలియన్ వేశంతో పూర్తిగా ఫేస్ ను కవర్ చేసుకుని తిరుగుతున్నాడు. ఏ ఒక్కరి కంట పడకుండా అతడు పలు కార్యక్రమాలకు హాజరు అవుతున్నాడు. ఒకప్పుడు ఫోటోలకు గర్వంగా ఫోజులు ఇచ్చిన ఈ ప్రముఖ హీరోయిన్ భర్త ఇప్పుడు మీడియాకు మొహం చూపించకుండా ఇలా ఏలియన్ వేశంలో తిరుగుతున్నాడు. ఇలా ఏలియన్ వేశంలో తిరుగుతున్నది మరెవ్వరో కాదు బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రా. ఈయన పోర్నో గ్రఫీ కేసులో నింధితుడిగా ఉన్నాడు. కొన్నాళ్ల పాటు జైలు జీవితాన్ని గడిపిన ఈయన ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నాడు. బెయిల్ మీద ఉన్న ఆయన మళ్లీ తన వ్యాపారాలను చురుకుగా చేస్తున్నాడు. ఆయన ఒక సెలబ్రెటీ అవ్వడం వల్ల రెగ్యులర్ గా బయట తిరుగుతూ ఉన్నాడు. ఆయన బయట తిరిగిన సమయంలో మీడియా ఫోకస్ ఎక్కువగా ఉంటుంది. దాంతో ఆయన తన ఫేస్ ను కవర్ చేసుకునేందుకు ఇలా ఏలియన్ లుక్ లో కనిపిస్తున్నాడు. ఏలియన్ మాదిరిగా పూర్తిగా ఫేస్ ను కవర్ చేస్తూ బయట తిరగడం వల్ల సోషల్ మీడియాలో ఆయన గురించి మరింత ఎక్కువగా చర్చ జరుగుతుంది. సోషల్ మీడియా లో ఆయన గురించి ఎక్కువగా ట్రోల్స్ వస్తున్నాయి. ఒకప్పుడు భార్య శిల్పా శెట్టి తో కలిసి సగర్వంగా తిరిగిన రాజ్ కుంద్రా ఇలా అవ్వడం దారుణం.. ఆయన చేసిన తప్పిదాలే ఆయన తల దించుకునేలా చేశాయి.. మొమం చూపించకుండా చేశాయి అంటూ విమర్శలు వస్తున్నాయి. ఆయన అక్రమ సంపాదన కోసం ప్రాకులాడి ఇక్కడికి తీసుకు వచ్చాడు. ఆయన జీవితంలో చాలా తప్పులు చేశాడు అంటూ బాలీవుడ్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సెలబ్రెటీగా మంచి పేరు తో దేశం మొత్తం కూడా పాపులారిటీని దక్కించుకున్న రాజ్ కుంద్రా ఇప్పుడు కనీసం మీడియా కంట పడకుండా తిరిగే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఆయన బెయిల్ మీద ఉన్న కారణంగా విదేశాలకు వెళ్లే అవకాశం లేదు. బిజినెస్ వ్యవహారాలు లేదా ఇతర కార్యక్రమాల కోసం కూడా విదేశాలకు ఆయన వెళ్లడానికి వీలు లేకుండా కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

## సీనియర్ స్టార్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం అదేనా?



కేజీఎఫ్ 2 సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ నటించిన విషయం తెల్సిందే. సినిమా విడుదలకు ముందు సంజయ్ దత్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కేజీఎఫ్ 2 గురించి ఆయన ఇండైరెక్ట్ గా చేసిన వ్యాఖ్యల గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున హడావుడి కనిపించింది. కేజీఎఫ్ 2 విషయంలో సంజయ్ దత్ అసంతృప్తితో ఉన్నాడు అంటూ చాలా మంది ఊహించేసుకున్నారు. ఆ సమయంలో సంజయ్ దత్ ఆ వార్తలను కొట్టి పారేయలేదు.. అంతే కాదు ఆయన వాటిని సమర్థించినట్లుగా వ్యాఖ్యలు చేశాడు. దాంతో కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో సంజయ్ దత్ కు ఏదో విషయంలో చెడిందేమో అంటూ గుసగుసలు వినిపించాయి. కాని కేజీఎఫ్ 2 సినిమా విడుదల సమయంలో సంజయ్ దత్ తన వంతు ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల అవన్నీ పుకార్లే అని తేలిపోయింది. కేజీఎఫ్ 2 విడుదల అయిన తర్వాత సంజయ్ దత్ తో పాటు సినిమాలోని ప్రతి ఒక్కరికి కూడా మంచి పేరు దక్కింది. బాలీవుడ్ లో ఈ సినిమా ఏకంగా 300 కోట్ల వసూళ్ల రాబట్టి ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్ల రాబడుతున్న నేపథ్యంలో అంతా కూడా అవాక్కవుతున్నారు. కేజీఎఫ్ 2 సినిమా విడుదల తర్వాత సంజయ్ దత్ నుండి ఒక ఓపెన్ లేఖ బయటకు వచ్చింది. బాలీవుడ్ తో పాటు ప్రతి చోట కూడా అద్భుతమైన వసూళ్లను ఈ సినిమా రాబడుతున్న నేపథ్యంలో అంతా అవాక్కవుతున్నారు. సంజయ్ దత్ కూడా స్పందిస్తూ ఇలాంటి సినిమాలో నటించడం సంతోషాన్ని కలిగించింది అన్నట్లుగా వ్యాఖ్యలు చేశాడు. సినిమాలో తన పాత్ర పరిమితంగా ఉన్నా కూడా మంచి ప్రాముఖ్యత ఉన్న పాత్ర అవ్వడం వల్ల సంజయ్ దత్ చాలా హ్యాపీగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే ప్రత్యేకంగా కేజీఎఫ్ సినిమాలో నటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. బాలీవుడ్ లో ఈ సినిమా సాధిస్తున్న వసూళ్లను చూసి ప్రతి ఒక్కరు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేజీఎఫ్ గురించి తక్కువ చేసి మాట్లాడటం మరియు ప్రశాంత్ నీల్ ను తక్కువ చేసి మాట్లాడటం వల్లే ఇప్పుడు ఇలా స్పందించాడు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వ్యాఖ్యలకు అప్పటి వ్యాఖ్యలను సరి చేసుకోవడం అనిపిస్తుంది అంటూ సోషల్ మీడియా కామెంట్స్ చేస్తున్నారు.

## పవన్ కోసం ఈ బ్యూటీ కూడా రంగంలోకి దిగిందా ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటించబోతుంది. తాజా సమాచారం మేరకు వీరమల్లు సినిమాలో బాలీవుడ్ హాట్ బ్యూటీ 'నోరా ఫతేహీ' కూడా నటించబోతుందట. ఈ సినిమా కొత్త షెడ్యూల్ లో నోరా ఫతేహీ పై ఓ సాంగ్ ను షూట్ చేయబోతున్నారు. ఈ సాంగ్ లో పవన్ కళ్యాణ్ పార్ట్ ను తర్వాత ప్రత్యేకంగా షూట్ చేస్తారట. ఈ షెడ్యూల్ తో సినిమాలో కీలక భాగం షూటింగ్ మొత్తం పూర్తి అవుతుందట. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989